జాతీయ దినపత్రిక

Postal Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 | సంచిక :05 | పేజీలు 8 | వెల : 5 | శనివారం 27 సెప్టెంబర్ 2025

విలేకరులు కావలెను


తెలుగు పత్రికా రంగంలో

మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ఉదయం తెలుగు దినపత్రికకు మరియు UM TV కేబుల్ TV చానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు మండలాల వారిగా విలేకరులు కావలెను

జాతీయ దినపత్రిక ఉదయం న్యూస్ | UM TV

Contact : 94401 40418, 63038 17489



## ఓజి సినిమా టిక్కెట్ ధరల పెంపు వీల్లేదు

### సింగిల్ జడ్జి ఆదేశాలను సమర్థించిన హైకోర్టు



# జీఎస్టీ సంస్కరణలతో 8వేలకోట్ల లబ్ధి

**శాసనసభలో బిల్లుకు ఆమోదం**

**పలు బిల్లులకు సభ ఆమోదముద్ర**

అమరావతి: నూతనంగా చేపట్టిన జీఎస్టీ సంస్కరణల ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రజలకు రూ.8 వేల కోట్ల లబ్ధి చేకూరనుందని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. జీఎస్టీ లబ్ధిపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రచార కార్యక్రమం చేపట్టినట్లు- వివరించారు. జీఎస్టీ సవరణ బిల్లును ఆయన శాసనసభలో ప్రవేశపెట్టగా ఆమోదం పొందింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. జీఎస్టీ వంటి విప్లవాత్మక మార్పు ప్రపంచంలోనే ఎక్కడా జరగలేదని తెలిపారు. ఈ ఘనత ప్రధాని నరేంద్ర మోదీకి దక్కుతుందని పేర్కొన్నారు. శాసనసభలో ఆమోదం పొందిన 7 బిల్లులకు మండలి ఆమోదముద్ర వేసింది. సంబంధిత శాఖల మంత్రులు సభలో బిల్లులను ప్రవేశపెట్టి వాటిని ఆమోదించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆక్వాకల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ- సవరణ బిల్లు 2025కు శాసన మండలి ఆమోదం తెలిపింది. ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయం సవరణ బిల్లు 2025, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల సవరణ బిల్లు-2025కు శాసన మండలి ఆమోద ముద్ర వేసింది. ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల రెండో సవరణ బిల్లు-2025, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల మూడో సవరణ బిల్లు 2025, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల నాలుగో సవరణ బిల్లు-2025, ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల సవరణ బిల్లు 2025కు శాసన మండలి ఏకగ్రీవంగా ఆమోద ముద్ర వేసింది.పల్నాడు జిల్లా గుండ్లపల్లికి చెందిన తెదేపా కార్యకర్త తోట చంద్రయ్యను అత్యంత దారుణంగా హత్య చేశారు.

# కార్గో రవాణాలో గుజరాత్ తర్వాత మనమే

**నాలుగు కొత్త పోర్టుల వల్ల కార్గో రవాణా పెరుగుతుంది**


**నాణ్యమైన లాజిస్టిక్స్ ఏపీకి వచ్చేలా ప్రణాళికలు**

**లాజిస్టిక్స్‌లో ప్రస్తుతం 3లక్షల మంది పని**

**వైకాపా హయాంలో దెబ్బతిన్న రాష్ట్రం ఇమేజ్**

**త్వరలోనే ఐటీ హబ్‌గా విశాఖపట్టణం**

**అసెంబ్లీలో సిఎం చంద్రబాబునాయుడు**



అమరావతి: కార్గో రవాణాలో గుజరాత్ తర్వాత మనమే ఉన్నాం అని సిఎం చంద్రబాబు అన్నారు. కొత్తగా వచ్చే నాలుగు పోర్టుల వల్ల కార్గో రవాణా పెరుగుతుందన్నారు. పోర్టుల నిర్మాణంలో టార్గెట్‌లు పెట్టుకుని పనిచేస్తున్నాం. ఫిషింగ్ హార్బర్లు, ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు కూడా వస్తున్నాయి. రవాణాకు ఇన్‌లాండ్ మార్గాలు ఉపయోగించుకుంటాయి. ప్రపంచంలో నాణ్యమైన లాజిస్టిక్స్ ఏపీకి వచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తున్నాం. లాజిస్టిక్స్‌లో ప్రస్తుతం 3లక్షల మంది పనిచేస్తున్నారు. ఆ రంగంలో యువతకు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ ఇస్తాం అని వివరించారు. లాజిస్టిక్స్, పరిశ్రమలు, ఉపాధి, ఉద్యోగ అవకాశాల అంశంపై ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగించారు. వైకాపా పాలనలో పరిశ్రమల యజమానులను బెదిరించి పంపించేశారు. దాంతో పెట్టుబడి దారులకు మన రాష్ట్రంపై నమ్మకం పోయింది. వైకాపా హయాంలో రాష్ట్రం ఇమేజ్‌ను బాగా దెబ్బతీశారు. పెట్టుబడిదారుల్లో నమ్మకం కలిగించేందుకు అనేక చర్యలు చేపట్టాం. అన్ని రకాలుగా అండగా ఉంటామని పెట్టుబడి దారులకు నమ్మకం కల్పించాం. త్వరలోనే విశాఖ ఐటీ హబ్‌గా మారుతుంది. విశాఖకు గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్, యాక్సంచర్ వస్తున్నాయి. 2026 ఆగస్టు నాటికి భోగాపురం ఎయిర్‌పోర్టు నిర్మాణం పూర్తి చేస్తాం. డిమాండ్ మేరకు టెర్మినళ్లు, రన్‌వేలు విస్తరిస్తాం. దసరా ఉత్సవాల్లో కోల్‌కతా, మైసూర్ సరసన విజయవాడను చేర్చాం అని చంద్రబాబు వివరించారు. వస్తు రవాణా, ప్రయాణికుల రవాణా లాంటి మాధ్యమాలను మరింత అభివృద్ధి చేయాల్సి ఉందని తెలిపారు. పోర్టులు, ఎయిర్ పోర్టులు, రహదారి మార్గాలు, రైల్వే ఇలా వేర్వేరు రంగాలను విస్తృతం చేయాలని సూచించారు. భారత్‌లో లాజిస్టిక్స్ వ్యయం రూ.24.01 లక్షల కోట్లుగా ఉందని చెప్పుకొచ్చారు. జీడీపీలో లాజిస్టిక్స్ వాటా 7.97 శాతంగా ఉందని వివరించారు. రవాణా రంగంలో రోడ్ల ద్వారా జరిగే రవాణా 41 శాతం మేర వాటా కలిగి ఉందని తెలిపారు. లాజిస్టిక్స్‌కు అయ్యే వ్యయాన్ని తగ్గించగలిగితే ఉత్పత్తి వ్యయమూ తగ్గుతుందని వెల్లడించారు. ఇది ఉత్పత్తిదారులు, వినియోగదారులతోపాటు- అందరికీ ప్రయోజనం చేకూరుస్తుందని పేర్కొన్నారు. లాజిస్టిక్స్ మేనేజ్‌మెంట్ ఎకో సిస్టమ్‌లో రైలు, రోడ్డు, జల రవాణాతోపాటు- పైప్‌లైన్ మార్గం కూడా కీలకంగా మారిందని చెప్పుకొచ్చారు. పైప్‌లైన్ ద్వారా గ్యాస్, నీరు, స్లర్రీ లాంటివి రవాణా చేసేందుకు ఆస్కారం ఉందని వెల్లడించారు. మల్టీమోడల్ ట్రాన్స్‌పోర్టు సిస్టమ్ ద్వారా హైయ్యర్ కార్గో రవాణా చేస్తే వ్యయం తక్కువ అవుతుందని వివరించారు. ఏపీకి ప్రస్తుతం డ్రై పోర్టుల ప్రాజెక్టులు పెద్దఎత్తున వస్తున్నాయని పేర్కొన్నారు. లాజిస్టిక్స్ ఎకో సిస్టమ్ లో మౌలిక సదుపాయాలే ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని ఉద్ఘాటించారు. దీని కోసం ఓ బ్లూ ప్రింట్ తయారు చేసి వ్యయం తగ్గించటమే లక్ష్యంగా పనిచేస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. భారతదేశ లాజిస్టిక్స్ కాస్ట్ రూ.24 లక్షల కోట్లు-. పాత్ హోల్స్ ఫ్రీ రోడ్లు చేయడానికి అన్ని ప్రయత్నాలు చేశాం. ఇంకా చాలా చేయాల్సి ఉంది. డబ్బులు ఎంతైనా ఫర్వాలేదు..

అయితే పాత్ హోల్ ఉంటే వదిలిపెట్టనని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని ఆదేశించాను. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో బ్లాక్ సాయిల్ అవ్వడంతో వెంటనే రోడ్లు దెబ్బతింటున్నాయి. రాయలసీమలో ఆ ఇబ్బంది ఉండదు. మొదట్లో గుంతల మూలంగా కోల్‌కత్తా నుంచి చెన్నైకి వెళ్లాలంటే నాలుగైదు రోజులు పట్టేది. అప్పటి ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పాయితో మాట్లాడి స్వర్ణ చతుర్భుజికి శ్రీకారం చుట్టాం. రోడ్లు నాగరికతకు చిహ్నం. 4,739 కిలోమీటర్లు జాతీయ రహదారులు ఏపీలో ఉన్నాయి. వెయ్యి స్కేర్ కిలోమీటర్లకు 53 కిలోమీటర్ల మేర జాతీయ రహదారులు ఉన్నాయి. ఇప్పుడున్నవి కాకుండా రెండు లైన్లు, నాలుగు రైల్వే లైన్లు చేస్తామని కేంద్ర ప్రభుత్వం చెప్పింది. అలాగే హైస్పీడ్ రైల్వే కారిడార్‌కూ కేంద్రం అంగీకరించింది' అని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. హైదరాబాద్- బెంగళూరు కారిడార్, హైదరాబాద్- చెన్నై కారిడార్ నాలుగు లైన్ల రైల్వే లైన్లు రాబోతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే విశాఖపట్నంలో రైల్వేజోన్‌ను ఏర్పాటు- చేశాం. ఆంధ్రప్రదేశ్ నుంచి హైస్పీడ్ రైళ్లు కూడా వెళ్లనున్నాయి. 1053 కిలోమీటర్ల సమద్రతీర ప్రాంతం ఏపీకి ఉంది. గుజరాత్ తర్వాత 320 మిలియన్ టన్నుల కెపాసిటీ-తో మనం హ్యాండిల్ చేయొచ్చు.

## బాలకృష్ణ వ్యాఖ్యలు వినటానికే సిగ్గు పడుతున్నాం



**స్పీకర్ ఎందుకు వారించలేక పోయారో**

**మాజీసిఎం, నటుడు చిరంజీవిని అవమానించినా లెక్కలేదా**

**మండలిలో విపక్షనేత బొత్స సత్యనారాయణ ఆగ్రహం**

2లో..

## చిరంజీవిని తిడితే పవన్ స్పందించరా

**జనసేన కూడా ఎందుకు మౌనం వహించింది**

**బాలకృష్ణ వ్యాఖ్యలను సరీయస్‌గా తీసుకోలేదా**

**వైకాపా నేత, మాజీమంతరి జోగి రమేశ్ విమర్శలు**

రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదు. ప్రజల గొంతు నులుముతున్నారు. సోషల్ మీడియాలో ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారు. చేతగాని, చవట, సన్నాసి ప్రభుత్వం చంద్రబాబుదని మండిపడ్డారు.



2లో..

# అనంత వర్సిటీలో అక్రమాలపై కమిటీ

**ఆంధ్రా వర్సిటీ విషయంలో ఆందోళన సరికాదా అసెంబ్లీలో మంత్రి లోకేశ్ వెల్లడి**



**అమరావతి:** అనంతపురం శ్రీకృష్ణ దేవరాయ యూనివర్సిటీలో 2019-24 నడుమ జరిగిన అక్రమాలపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ శాసనసభలో తెలిపారు. కంప్యూటర్ల కొనుగోలులో దుర్వినియోగం, యూనివర్సిటీ- వాహనాలను వ్యక్తిగత అవసరాలకు వినియోగించడం, నిబంధనలకు విరుద్ధంగా పదోన్నతులు, నియామకాలు, రిక్రూట్‌మెంట్‌లో రూల్స్ ఆఫ్ రిజర్వేషన్ పాటించకపోవడంపై కమిటీ వేస్తామన్నారు. వంద రోజుల్లో నివేదిక తెప్పించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. ప్రశ్నోత్తరాల సమయంలో శాసనసభ్యులు ఎంఎస్ రాజు, పల్లె సింధూర రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి లోకేశ్ సమాధానమిస్తూ... పారదర్శకంగా విశ్వవిద్యాలయాలు నడిపించాలనే లక్ష్యంతో ప్రజాప్రభుత్వం ఉందని తెలిపారు. గురువారం ఆంధ్రా యూనివర్సిటీలో ఒక విద్యార్థి ఫిట్స్‌తో చనిపోయారని.. దీనిపై కొన్ని విద్యార్థి సంఘాలు ఆందోళన చేయడం సరికాదన్నారు. ప్రభుత్వపరంగా ఎలాంటి తప్పు లేకపోయినా రాజకీయాలు చేయడం సరికాదని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా పారదర్శకంగా యూనివర్సిటీ వీసీలను నియమిస్తున్నట్లు- తెలిపారు. ఆంధ్రా యూనివర్సిటీని టాప్ -100 వర్సిటీల్లో ఒకటిగా తీర్చిదిద్దే బాధ్యతను ముఖ్యమంత్రి తనకు అప్పగించారని పేర్కొన్నారు. కొంతమంది వారి స్వార్థం కోసం కావాలని విశ్వవిద్యాలయాల్లో గొడవలు సృష్టించడం బాధాకరమన్నారు.రాష్ట్రంలో భవనాలు లేని పాలిటెక్నిక్ కళాశాలలకు నూతన భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకున్నట్లు- మంత్రి నారా లోకేశ్ శాసనసభలో తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రెండు కళాశాలల భవన నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని చెప్పారు. చోడవరం, పొన్నూరు, బేతంచర్ల, మైదుకూరు, గుంతకల్లు కాలేజీలకు భూములు కేటాయించామని.. మచిలీపట్నం, కేఆర్ పురం, అనపర్తిలో త్వరలో కేటాయిస్తామని వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ఎంపీ లాడ్స్, సీఎస్ఆర్ నిధులను అనుసంధానించి సొంత భవనాల నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. పాలిటెక్నిక్‌లలో అడ్మిషన్లు 70శాతంగా ఉన్నాయన్నారు. కన్వెన్షనల్ కోర్సులకు ఎవరూ రావడం లేదని..వాటిని రీడిజైన్ చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.




2లో..

# ఉల్లి దండతో షర్మిల యాత్ర

**సిఎం చంద్రబాబును కలిసేందుకు యత్నం అడ్డుకున్న పోలీసులు**

'రైతన్నకు అండగా కాంగ్రెస్' కార్యక్రమాన్ని చేపట్టారు. సీఎంను కలిసేందుకు ఏపీ కాంగ్రెస్ కార్యాలయం నుంచి వైఎస్ షర్మిల బయదేరారు. మెడలో ఉల్లిపాయల మాల వేసుకుని ట్రాక్టర్ ఎక్కారు. ట్రాక్టర్‌తోనే రోడ్డు మీదకు వెళ్లే ప్రయత్నం చేయగా.. అనుమతి లేదంటూ పోలీసులు ఆమెను అడ్డుకున్నారు.

ఉదయం

# రాష్ట్రానికి భారీ వర్షం హెచ్చరిక

హైదరాబాద్:రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వచ్చే 24 గంటల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరిక నేపథ్యంలో జిల్లాల కలెక్టర్లతో పాటు- సంబంధిత శాఖలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల వల్ల ప్రాణ, ఆస్తి నష్టం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయా జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. భారీ వర్షాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన మేరకు మంత్రి గారు శుక్రవారం నాడు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, డీజీపీ జితేందర్‌తో కలిసి కలెక్టర్లు, ఎస్పీలు, హైడ్రా, జీహెచ్ఎంసీ అధికారులతో -టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గడిచిన 24 గంటల్లో భారీ వర్షాలు కురిసిన ప్రభావంగా రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లో చేపట్టాల్సిన చర్యలు, వచ్చే 24 గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న జిల్లాల్లో తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై అధికారులకు మార్గనిర్దేశం చేశారు. ఇరిగేషన్, రవాణా, విద్యుత్, హైడ్రా, జీహెచ్ఎంసీ, రెవెన్యూ విభాగాలు సమన్వయంతో పనిచేసి జనజీవనానికి ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. తెలంగాణలో అతిపెద్ద పండుగైన దసరాకు ముఖ్యంగా హైదరాబాద్ నగరం నుంచి ప్రజలు సొంత గ్రామాలకు వెళతారని, వారి రవాణాకు ఎలాంటి ఆటంకాలు ఏర్పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకొని ట్రాఫిక్‌ను కంట్రోల్ చేయాలని సూచించారు. వికారాబాద్ జిల్లాలో కురిసిన అతిభారీ వర్షాల వల్ల మూసీ నదిలోకి భారీ వరద వస్తోందని, దీనిని దృష్టిలో పెట్టు-కొని మూసీ పరివాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని, అవసరమైనచోట ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే శివాజీ బ్రిడ్జి కింద భూలక్ష్మి ఆలయం సమీపంలోని లోతట్టు- ప్రాంతాల్లో నివసిస్తున్న 55 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించినట్టు- వెల్లడించారు. మూసీ నదిలో నీటి ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో అధికారులు నిరంతరం పర్యవేక్షణలోనే ఉండాలని సూచించారు. ముఖ్యంగా హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ జలాశయాలకు భారీ వరద వస్తున్నందున ముందు జాగ్రత్త చర్యగా వస్తున్న వరదను అంచనా వేసి అంతే పరిమాణంలో ఈ రెండు జలాశయాల నుంచి దిగువకు నీటిని విడుదల చేయాలని ఆదేశించారు. రెండు జలాశయాల నుంచి నీటిని విడుదల చేసే సమయంలో లోతట్టు- ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, అవసరమైతే షెల్టర్ హోమ్‌లను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే రాష్ట్రంలో చెరువులు, కుంటలు పూర్తి స్థాయిలో నిండాయని, రాబోయే వర్షాల వల్ల చెరువులు, కుంటలకు గండ్లు పడకుండా నీటిపారుదల శాఖ అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సూచించారు. నీటి ప్రవాహం ఎక్కువగా ఉండే లో-లెవెల్ కాజ్‌వేల వద్ద ప్రమాదాలు జరగకుండా పోలీస్ బందోబస్తును ఏర్పాటు- చేయాలని ఆదేశించారు. జలాశయాలు, జల వనరుల వద్ద సెల్ఫీలు దిగకుండా యువతను నివారించాలని సూచించారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కోనేందుకు రెస్క్యూ ఆపరేషన్ టీ-మ్‌లను, అలాగే ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను రంగంలోకి దించాలని ఆదేశించారు.

# హైదరాబాద్ వర్షానికి మూసీకి వరద

హైదరాబాద్: నగరంలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం సాయంత్రం మరోసారి భారీ వర్షం కురియడంతో పలు ప్రాంతాల్లో నగర వాసులు తడిసి ముద్దయ్యారు. వివిధ పనులపై బయటకు వచ్చిన వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బేగంబజార్, కోఠి, నాంపల్లి, హిమాయత్ నగర్, ఖైరతాబాద్, ట్యాంక్ బండ్, సికింద్రాబాద్ తదితర ప్రాంతాల్లో రహదారులు జలమయమయ్యాయి. జంటజలాశయాలు, హుస్సేన్ సాగర్ పూర్తిగా నిండిపోయాయి. దీంతో గేట్లు ఎత్తి నీటిని వదిలారు. ఈ క్రమంలో మరోమారు మూసీ నది ఉధృతంగా ప్రవహిస్తోంది. రోడ్లపై భారీ వర్షం వల్ల మూసారాంబాగ్ బ్రిడ్జి పై నుంచి మూసీ వరద ఉధృతంగా ప్రవహిస్తోంది. ఈ నేపథ్యంలో మూసారాంబాగ్ బ్రిడ్జిపైకి వాహనాలను.. పోలీసులు, రెవెన్యూ అధికారులు నిలిపివేశారు. భారీ వర్షాలకు ఉస్మాన్ సాగర్ నిండిపోవడంతో పైనుంచి నీటిని దిగువ ప్రాంతాలకు వదలడంతో అంబర్‌పేటలోని మూసారాంబాగ్ బ్రిడ్జిపై నుంచి వరద నీరు ప్రవహిస్తోంది. దీంతో కాచిగూడ ట్రాఫిక్ పోలీసులు బ్రిడ్జిపై బారికేడ్లు ఏర్పాటు- చేసి వాహనాలను పూర్తిగా నిలిపివేశారు. దిల్‌సుఖ్‌నగర్ వైపు నుంచి వచ్చే వాహనాలను గోల్నాక కొత్త బ్రిడ్జి వైపు దారి మళ్లించారు.

ఎగువన కురుస్తున్న కుండపోత వర్షాలతో జంట జలాశయాలైన ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ లోకి భారీగా వరద నీరు చేరుతోంది. ఈసా, మూసీ నదుల నుంచి పెద్ద ఎత్తున వరద ప్రవాహం జంట జలాశయాల్లోకి చేరడంతో అవి నిండుకుండలా మారాయి. గంటగంటకు వరద పెరుగుతుండటంతో జలమండలి అధికారులు రెండు జలాశయాల గేట్లను ఎత్తి మూసీలోకి వదులుతున్నారు. సాయంత్రం 4 గంటల వరకు ఉస్మాన్ సాగర్ 11 గేట్లు- 7 ఎడుగుల మేర ఎత్తి 7,986 క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారు. నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో మంచిరేవుల గ్రామానికి రాకపోకలు నిలిచిపోయాయి. వర్షాకాలం వచ్చిందంటే గండిపేట జలాశయం గేట్లు- ఎత్తడం, తద్వారా మూసీలోకి భారీ వరద ప్రవాహం కారణంగా నార్సింగి, మంచి రేవుల గ్రామాల మధ్యన రాకపోకలు నిలిచిపోవడం మంచిరేవుల గ్రామ ప్రజలకు శాపంగా మారింది. మూసీ నదిపై నాలుగు చోట్ల కల్వర్టులు ఉన్నా.. అన్నీ కూడా లో లెవెల్‌లో ఉండడంతో గండిపేట జలాశయం నాలుగు గేట్లు- ఎత్తి నీటిని విడుదల చేసిన వెంటనే ఈ కల్వర్టులపై నుంచి వరద ప్రవాహం ఉంటుంది. ఈ క్రమంలో.. ముందు జాగ్రత్త చర్యగా అధికారులు కల్వర్టులపై నుంచి రాకపోకలు నిలిపివేసారు. ఈ పరిణామం.. మంచిరేవుల గ్రామస్తులకు ప్రతీ సంవత్సరం వర్షాకాలంలో పెద్ద తలనొప్పిగా మారింది. ఉద్యోగాలు, ఉపాధి కోసం బయటకు వెళ్లిన వారు తిరిగి ఇంటికి చేరుకోవడానికి 4, 5 కిలోమీటర్లు చుట్టూ తిరిగి ఇంటికి చేరుకోవాల్సి వస్తుంది. ఈ సమస్యను అధిగమించేందుకు నార్సింగి, మంచి రేవుల

గ్రామాల మధ్యన ప్రస్తుతం ఉన్న కల్వర్టు స్థానంలో పది అడుగుల ఎత్తులో బ్రిడ్జి నిర్మించేందుకు అధికారులు రూ. 40 కోట్లతో ప్రతిపాదనలు చేసి ఏళ్లు గడుస్తున్నా ఇప్పటికీ కార్యరూపం దాల్చలేదు. ప్రభుత్వం ఇప్పటికైనా మంచి రేవుల గ్రామ ప్రజల సమస్యను గుర్తించి నార్సింగి, మంచి రేవుల గ్రామాల మధ్యన బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# అరెస్టుకు భయపడేది లేదు: కెటిఆర్

హైదరాబాద్,సెప్టెంబర్26(ఆర్ఎన్ఎ): టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు స్ట్రాంరగ్ కౌంటర్ ఇచ్చారు.శుక్రవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. తన అరెస్టుపై కాంగ్రెస్ నేతలు కలలు కంటున్నారని కేటీఆర్ విమర్శించారు. తన అరెస్టు కోసం కాంగ్రెస్ నేతలు కళ్లు కాయలు కాసేలా ఎదురు చూస్తున్నారని ఎద్దేవా చేశారు. అరెస్టు చేసుకోండి... అరెస్టు భయం తనకు లేదని స్పష్టం చేశారు. . తన అరెస్టుతో సీఎం రేవంత్‌రెడ్డికి పైశాచిక ఆనందం తప్ప మరొకటి రాదని కేటీఆర్ మండిపడ్డారు. తాను ఏ తప్పు చేయలేదని... ఏం చేసుకుంటారో చేసుకోవాలని సవాల్ విసిరారు. తనతో రేవంత్‌రెడ్డి లై డిటెక్టర్ టెస్ట్‌కు రావాలని ఛాలెంజ్ చేశారు కేటీఆర్. ఏసీబీ కేసు తనపై ఉందని... రేవంత్‌రెడ్డిపైనా ఏసీబీ కేసుందని గుర్తుచేశారు. ఆర్ఎస్ బ్రదర్స్‌కు ప్రజా సమస్యలు పట్టవని విమర్శించారు. ఆర్ఎస్ బ్రదర్స్‌కు తాను ఏ కారులో తిరుగుతున్నానో మాత్రమే కావాలని ఎద్దేవా చేశారు.

## బాలకృష్ణ వ్యాఖ్యలు వినటానికే సిగ్గు పడుతున్నాం

అమరావతి:అసెంబ్లీలో టీడీపీ ఎమ్మెల్యే, నటుడు నందమూరి బాలకృష్ణ వ్యాఖ్యలు వినటానికి సిగ్గుపడుతున్నాం అని మండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ అన్నారు. బాలయ్య అసెంబ్లీలో మామూలుగా ఉన్నాడా? అని ప్రశ్నించారు. మాజీ సీఎం వైఎస్ జగన్, చిత్ర పరిశ్రమలో ముఖ్య హీరో చిరంజీవిని అవమానించడం సరికాదని మండిపడ్డారు. మండలి చైర్‌లో ఒక దళితుడు కూర్చున్నాడని అవమానించాలని చూస్తున్నారన్నారు. రాజ్యాంగంలో ప్రతీ ఒక్కరికీ ప్రతిపాదించిన హక్కులు కాపాడాలని, కానీ చట్టసభల్లో ఇలా జరగటం దురదృష్టకరం అని మండలి విపక్షనేత బొత్స పేర్కొన్నారు. సభలో నారా లోకేష్ మమ్మల్ని ఎవరేం పీకుతారు అన్నారు. వాళ్ళ వ్యవహారశైలి అలాగే ఉంది. మాజీ ముఖ్యమంత్రి అన్నా గౌరవం లేదు, సినీ పరిశ్రమకు చెందిన మాజీ కేంద్ర మంత్రి అన్న గౌరవం లేదు. బాలకృష్ణ పెద్ద పూడింగి అనుకుంటున్నారు. ఏం చూసి మీ అహంభావం. వాళ్ళ పార్టీ నుంచి ఇంతవరకు వివరణ లేదు. స్పీకర్ చాలా పెద్ద మాటలు మాట్లాడుతాడు.. ఎందుకు స్పందించలేదు. ఒక మాజీ సీఎం, చిత్ర పరిశ్రమకు చెందిన వ్యక్తిని అవమానిస్తే పట్టించుకోరా?. మేం కేవలం సభా సంప్రదాయాల గురించి మాట్లాడుతున్నాం. చిరంజీవికి అవమానిస్తే జనసేన ఎందుకు స్పందించలేదనేది మాకు అనవసరం, వారి విజ్ఞతకే వదిలేస్తున్నాం అని బొత్స అన్నారు. శాసనసభ, మండలిని ఏ ప్రభుత్వం కూడా స్వప్రయోజనాల కోసం చూడలేదు. చంద్రబాబు నాయకత్వంలో ఉభయ సభలను తమ జేబు సంస్థగా చూస్తున్నారు. మండలి సభ్యులకు రాజ్యాంగ పరంగా వచ్చే హక్కులు ఇవ్వటం లేదు. మండలి చైర్మన్ కు కూడా ప్రోటోకాల్ కూడా ఇవ్వటం లేదు.

# చిరంజీవిని తిడితే పవన్ స్పందించరా

విజయవాడ: చిరంజీవిని బాలకృష్ణ అసెంబ్లీలో తిడితే పవన్ కళ్యాణ్ ఎందుకు

స్పందించలేదని మాజీమంత్రి జోగి రమేశ్ అన్నారు. పవన్ సినిమాల్లోనూ, రాజకీయంగా ఎదగటానికి చిరంజీవే కారణం. మరి అలాంటి చిరంజీవిని తిడితే పవన్, జనసేన ఎందుకు స్పందించలేదన్నారు. . చిరంజీవిపై ఏమాత్రం అభిమానం ఉన్నా వెంటనే పవన్ కళ్యాణ్ స్పందించాలి. జగన్ సినిమా వాళ్లను ఎంత గౌరవించారో ఆరోజు వచ్చిన ఆ సినీ ప్రముఖులనే అడగాలని జోగి రమేష్ ఫైర్ అయ్యారు.

సోషల్ మీడియా యాక్టివిస్టు సవీంద్రారెడ్డి అక్రమ అరెస్ట్ కేసు సీబీఐకి అప్పగించటం శుభపరిణామం అని వైసీపీ మాజీమంత్రి జోగి రమేష్ అన్నారు. ప్రజల గొంతు నులుమే సీఎం చంద్రబాబు ప్రభుత్వానికి ఇది చెంపపెట్టు అని.. లీగల్‌గా, టెక్నికల్‌గా తప్పులు చేయటంలో చంద్రబాబు నేర్పరి అని విమర్శించారు. నేరాలు చేసి ఎలా తప్పించుకోవాలో కూటమి నేతలకు చంద్రబాబు నేర్పుతున్నారని ఎద్దేవా చేశారు. అసెంబ్లీలో వైఎస్ జగన్ నామస్మరణే తప్ప.. మరేమీ కనపడటం లేదని మండిపడ్డారు. ప్రజల మేలు కోసం అసెంబ్లీలో ఎలాంటి చర్చా జరగటం లేదని జోగి రమేష్ పేర్కొన్నారు.రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదు. ప్రజల గొంతు నులుముతున్నారు. సోషల్ మీడియాలో ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారు. చేతగాని, చవట, సన్నాసి ప్రభుత్వం చంద్రబాబుదని మండిపడ్డారు. 16 నెలల తన పాలనపై చంద్రబాబు అసెంబ్లీలో మాట్లాడతారనుకున్నాం కానీ మోసం చేసినప్పుడు దొరక్కుండా లీగల్‌గా, టెక్నికల్‌గా ఎలా తప్పించుకోవాలో వివరించారు.

# ఉల్లి దండతో షర్మిల యాత్ర



విజయవాడ: రైతు సమస్యల పరిష్కారం కోసం సీఎం చంద్రబాబును కలసి వినతిపత్రం అందజేస్తానని బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిలను పోలీసులు అడ్డుకున్నారు. మధ్యాహ్నం విజయవాడలోని ఆంధ్రరత్న భవన్‌లో 'రైతన్నకు అండగా కాంగ్రెస్' కార్యక్రమాన్ని చేపట్టారు. సీఎంను కలిసేందుకు ఏపీ కాంగ్రెస్ కార్యాలయం నుంచి వైఎస్ షర్మిల బయదేరారు. మెడలో ఉల్లిపాయల మాల వేసుకుని ట్రాక్టర్ ఎక్కారు. ట్రాక్టర్‌తోనే రోడ్డు మీదకు వెళ్లే ప్రయత్నం చేయగా.. అనుమతి లేదంటూ పోలీసులు ఆమెను అడ్డుకున్నారు. రైతుల గురించి ఎవరూ ఏపీలో మాట్లాడటం లేదు. ఒకప్పుడు రైతు గురించి వైఎస్ రాజశేఖర రెడ్డి పట్టించుకున్నారు. రాజశేఖర రెడ్డి రైతులకు రుణమాఫీ చేశారు. రైతులు ఆత్మహత్యల విషయంలో ఏపీ 3వ స్థానంలో ఉంది. ఏపీలో రైతుకు అసలు భరోసానే లేదు. మాటలే చెపుతున్నారు కానీ ఏమీ చేయడం లేదు. మిర్చి, పొగాకు, జొన్న, పత్తి రైతులకు గిట్టు-బాటు- ధర రావడం లేదు. ఉల్లిపాయకు 1200 రూపాయలు ఇస్తామన్నారు, 400 కూడా మార్కెట్ ధర రావడం లేదు. ఉల్లి పంట పారబోసుకుంటు-న్నారు. అసెంబ్లీకి వెళ్ళకుండా, సీఎం చంద్రబాబును కలవకుండా మమ్మల్ని అడ్డుకోవడానికి పోలీసులను మోహరించారు. చంద్రబాబుకు మెమొరాండం ఇవ్వాలి, పోలీసులు ఓవరాక్షన్ చేసి అడ్డుకోవద్దు. యూరియా కూడా తెచ్చుకునే పరిస్థితి కూడా ఈ ప్రభుత్వానికి లేదని వైఎస్ షర్మిల మండిపడ్డారు.

# ఇంద్రకీలాద్రిపై పోటెత్తిన భక్తులు

### అర్ధరాత్రి వరకు దర్శన సౌకర్యం

విజయవాడ: ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. 5వ రోజు అమ్మవారు శ్రీమహాలక్ష్మీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం 6 గంటల వరకు 90 వేల మంది భక్తులు అమ్మవారి దర్శనం చేసుకున్నారని ఆలయ ఈవో శీనా నాయక్ తెలిపారు. రద్దీ కొనసాగడంతో పాటు వేలాదిమంది క్యూలైన్‌లో వేచి ఉండడంతో అర్ధరాత్రి 12.30 గంటలకు దర్శనానికి భక్తులను అనుమతిచ్చామని చెప్పారు. అనుకున్నదానికంటే అధికంగా రద్దీ ఉందని, భక్తులు సంతోషంగా క్యూ లైన్లలో వచ్చి దర్శనం చేసుకుంటున్నారని చెప్పారు. వీఐపీలు వచ్చే క్రమంలో సామాన్య భక్తులు కొంత ఇబ్బంది పడుతున్న మాట వాస్తవమేనని ఈవో వ్యాఖ్యానించారు. వీఐపీలకు కేటాయించిన సమయంలో వారిని ఆలయ సిబ్బంది తీసుకెళ్లి దర్శనం కల్పిస్తున్నారని తెలిపారు. సమయం దాటాక వచ్చే వీఐపీలు బంగారు వాకిలి నుంచే దర్శనం చేసుకోవాలని సూచించారు. చిన్న చిన్న సమస్యలను అన్ని శాఖలతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నామన్నారు. ఇవాళ ఆర్జితసేవలు, ప్రసాదాలు, ఇతర సేవల ద్వారా రూ.28,21,637లు ఆదాయం వచ్చిందని వివరించారు.

# రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం




హైదరాబాద్: తెలంగాణలో పల్లె, పట్టణ స్థానిక సంస్థల్లో బీసీలకు భారీగా రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ జి.ఓ నెం.9ను శుక్రవారం విడుదల చేసింది. ఈ రిజర్వేషన్ల ఆధారంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. శనివారం ఉదయం ముఖ్య కార్యదర్శి, డీజీపీ, ఉన్నతాధికారులతో రాష్ట్ర ఎన్నికల సంఘం సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్, భద్రతా ఏర్పాట్లపై చర్చించనున్నారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో బుసాని వెంకటేశ్వరరావు కమిటీ సిఫారసులను ప్రభుత్వం ఆమోదించింది. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన సమగ్ర సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ సర్వే ఆధారంగా 42% రిజర్వేషన్లు నిర్ణయించబడ్డాయి. ఆర్టికల్స్ 40, 243%అ, 243ఒ%తో పాటు డైరెక్టివ్ ప్రిన్సిపిల్స్ ప్రకారం ఈ రిజర్వేషన్లు కల్పిస్తున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇప్పటికే అసెంబ్లీలో ఈ బిల్లుకు ఆమోదం పొందింది. ఈ చట్టం ప్రకారం అమలులోకి రాబోయే ఈ రిజర్వేషన్లతో తెలంగాణ దేశంలోనే తొలిసారి బీసీలకు పల్లె, పట్టణ స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్ కల్పించిన రాష్ట్రంగా నిలిచింది. ఈ నిర్ణయంతో బీసీల రాజకీయ ప్రాతినిధ్యం గణనీయంగా పెరగనుంది. రాబోయే ఎన్నికల్లో స్థానిక సంస్థల్లో బీసీ వర్గాల ప్రాధాన్యం మరింత బలపడనుంది. అధికారంలోకి వస్తే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, మార్చి 18, 2025న BC కోటాను 42%కు పెంచే బిల్లులు ఆమోదించారు. ఆగస్టు 31న మరో రెండు బిల్లులు ఆమోదించి, SC, ST, BCలకు 50% మించి రిజర్వేషన్లు అమలు చేసేలా చర్యలు తీసుకున్నారు. ఈ బిల్లులు గవర్నర్, రాష్ట్రపతి ఆమోదానికి పంపారు. కానీ అవి పెండింగ్ లో ఉన్నాయి. డెడికేటెడ్ BC కమిషన్ నివేదిక, కుల సర్వే ఆధారంగా 42% BC కోటా నిర్ణయించారు. ఈ కోటాలో మహిళలకు 50% సబ్-కోటా కూడా ఉంటుంది. జిల్లా కలెక్టర్లు రిజర్వేషన్ మ్యాట్రిక్స్‌ను సీల్డ్ కవర్లలో పంచాయతీ రాజ్ విభాగానికి సమర్పించారు. ఈ మ్యాట్రిక్స్ ప్రకారం, గ్రామ పంచాయతీలు, మండల ప్రజా పరిషత్తులు , జిల్లా పరిషత్తులు లో కోటాలు నిర్ణయిస్తారు. జీవో విడుదలైనందున వెంటనే పంచాయతీ రాజ్ విభాగం కు సిఫార్సు చేస్తుంది. ఒకటి లేదా రెండు రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ ప్రకటిస్తుంది. ఎన్నికలు దశలవారీగా జరుగుతాయి. మొదటి దశలో జిల్లా పరిషత్తులు చైర్మన్‌లు (31), జెడ్పీటీసీలు లు (566), ఎంపీపీ ప్రెసిడెంట్లు (566), ఎంపిటీసీలు(5,773) ఎన్నికలు. రెండో దశలో గ్రామ పంచాయతీలు (13,000ం) జరుగుతాయి. అయితే ఈ జీవో చెల్లుబాటుపై సందేహాలు ఉన్నాయి. సెప్టెంబర్ 24న తెలంగాణ హైకోర్టు, 42% బీసీ కోటాపై పిటిషన్‌ను తిరస్కరించింది. "జీవోజారీ కాలేదు, తొందరపడి పిటిషన్ వేశారు" అని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ఇప్పుడు జీవో జారీ అయినందుకు సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధంగా ఉందని కోర్టులో పిటిషన్లు దాఖలయ్యే అవకాశం ఉంది.

## మోగనున్న 'స్థానిక' నగారా!




హైదరాబాద్: రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు నగారా మోగనుంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు మార్గం సుగమమైంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులతో సమావేశం నిర్వహించి ఎన్నికల సన్నాహాల కోసం ఆదేశాలు ఇచ్చారు. మరోవైపు రాష్ట్ర ఎన్నికల సంఘం శనివారం వివిధ విభాగాల ఉన్నతాధికారులతో కీలక సమావేశం ఏర్పాటుచేసింది. ఇందులో ఎన్నికల షెడ్యూల్‌పై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఒకటి, రెండు రోజుల్లో షెడ్యూల్, ఆ తర్వాత నోటిఫికేషన్ జారీ చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ముందుగా ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎన్నికలు నిర్వహించి.. ఆ తర్వాత పంచాయతీ ఎన్నికలు జరపాలని ప్రభుత్వం భావిస్తోంది. శుక్రవారం ఉదయం సీఎం రేవంత్‌రెడ్డి బీసీ సంక్షేమ, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల నిర్వహణ కోసం ముందుకెళ్లాలని, ఎన్నికల సంఘానికి ఈ మేరకు సమాచారం ఇవ్వాలని సూచించారు. దీనికి అనుగుణంగా ఉత్తర్వులు జారీ చేయాలని ఆదేశించారు. అనంతరం బీసీ సంక్షేమ శాఖ ఉత్తర్వులు ఇవ్వగా... దీన్ని పంచాయతీరాజ్ అధికారులు రాష్ట్ర ఎన్నికల సంఘానికి నివేదించారు. మరోవైపు వార్డులు, గ్రామ పంచాయతీలు, మండల, జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాలు, ఎంపీపీ, జడ్పీ ఛైర్‌పర్సన్ రిజర్వేషన్ల ఖరారుపైనా పంచాయతీరాజ్ శాఖ శుక్రవారం ఉత్తర్వులు జారీచేసింది.

### సన్నద్ధతపై సమావేశం

రాష్ట్ర ఎన్నికల సంఘం శనివారం ఉదయం స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేసింది. దీనికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, కలెక్టర్లు, ఎస్పీలు, పంచాయతీరాజ్ తదితర శాఖల ఉన్నతాధికారులు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణకు సన్నద్ధతపై ప్రభుత్వపరంగా సమాచారాన్ని సీఎస్, డీజీపీ వివరించనున్నారు. వార్డులు, గ్రామాలు, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల వారీగా ఓటర్ల జాబితాలు, పోలింగ్ కేంద్రాలు, బ్యాలెట్ బాక్సులు, స్ట్రాంగ్ రూంలు, ఎన్నికల సిబ్బంది వివరాలను అధికారులు తెలియజేయనున్నారు. దీని ఆధారంగా ఎన్నికల సంఘం షెడ్యూల్‌పై నిర్ణయం తీసుకోనుంది.

### నేడు మహిళా రిజర్వేషన్ల ఖరారు

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ఇప్పటికే వార్డులు, గ్రామాలు, మండల, జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాలవారీగా ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను ఖరారు చేసింది. రిజర్వ్‌డ్ స్థానాల్లో 50 శాతం స్థానాలను మహిళా రిజర్వేషన్లకు అనుగుణంగా రాజకీయ పార్టీల సమక్షంలో లాటరీ పద్ధతిలో శనివారం ఎంపిక చేస్తారు. మహిళా జడ్పీ ఛైర్‌పర్సన్ స్థానాలను రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ హైదరాబాద్‌లో, మహిళా జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలను కలెక్టర్లు జిల్లా స్థాయిలో ఎంపిక చేస్తారు. ఎంపీడీవోలు వార్డులు, ఆర్డీవోలు గ్రామపంచాయతీలు, ఎంపీటీసీ స్థానాల్లో మహిళా రిజర్వేషన్ స్థానాలను ఎంపిక చేస్తారు. ఈ మేరకు రాజకీయ పార్టీలకు సమాచారం అందించారు. మహిళా రిజర్వేషన్ల ఖరారు అనంతరం వీటితోపాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లన్నింటికి సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్ శనివారమే జారీ చేస్తారు.

# కోల్ ఇండియా కార్మికులకు లక్ష

న్యూఢిల్లీ: దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న కీలక పరిశ్రమల వృద్ధి వేగం పుంజుకుంది. గత కొన్ని నెలలుగా, బొగ్గు రంగం ఉత్పత్తి, సామర్థ్యంలో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతోంది. అంతేకాకుండా, ప్రభుత్వ రంగ సంస్థలలో ఉద్యోగుల సంక్షేమానికి చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలోనే బొగ్గు పరిశ్రమలోని ప్రతి సభ్యుని సంక్షేమం ప్రధాన ప్రాధాన్యతగా ఉండేలా చూసుకోవడానికి అవిశ్రాంతంగా కృషి చేసింది. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దార్శనిక మార్గదర్శకత్వంలో కీలక మైలురాళ్లను సాధించామని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు.ప్రతి కార్మికుడి సహకారాన్ని గౌరవించాలని కేంద్ర ప్రభుత్వ నిబద్ధతతో ఉందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ఇందుకు అనుగుణంగా, కోల్ ఇండియా లిమిటెడ్, దాని అనుబంధ సంస్థలు, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌లోని కార్మికులకు పెర్ఫార్మెన్స్ లింక్డ్ రివార్డ్ (%ూూ=%) ఆమోదించడం జరిగిందని మంత్రి వెల్లడించారు. ప్రతి కార్మికుడు వారి అంకితభావం, అవిశ్రాంత కృషికి బహుమతిగా రూ. 1,03,000 అందజేయనున్నట్లు పేర్కొన్నారు.ఉద్యోగులకు బీమా కవర్ రూ. 1 కోటి వరకు గణనీయంగా పెంపు. ఇది కుటుంబాలకు బలమైన ఆర్థిక భద్రతను అందిస్తుంది. ఉద్యోగులు ఎటువంటి బీమా ప్రీమియం చెల్లించాల్సిన పని లేదు.మొదటిసారిగా, శాశ్వత ఉద్యోగులు కాని వారికి బీమా కవర్ ప్రవేశ పెట్టడం జరిగింది. ఇది సమగ్ర సంక్షేమం వైపు ఒక సమగ్ర అడుగును సూచిస్తుంది. ఉద్యోగులు ఎటువంటి బీమా ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదు.కోల్ ఇండియా లిమిటెడ్ , దాని అనుబంధ సంస్థలలో, కార్మికుడి వరకు, సమానత్వం, ఐక్యత, కోల్ పరివార్ ఒక గుర్తింపును సూచిస్తూ యూనిఫాం డ్రెస్ కోడ్ పరిచయం. ఎక్స్-గ్రేషియా పరిహారాన్ని రూ. 15 లక్షల నుండి రూ. 25 లక్షలకు పెంచారు. ఇది కష్ట సమయాల్లో కుటుంబాలను ఆదుకోవాలనే నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. పండుగ సీజన్ ప్రారంభంలో వస్తున్న ఈ ప్రకటన, ప్రతి కార్మికుడి గౌరవం, సంక్షేమంతో అభివృద్ధి ముడిపడి ఉందన్నారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. ఇది కేవలం ఆర్థిక బహుమతి మాత్రమే కాదు, దేశానికి ఇంధనంగా నిలిచే బొగ్గు పరివార్‌కు గుర్తింపు, కృతజ్ఞత, సాధికారత సందేశమని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. ప్రధాని మోదీ నాయకత్వం, విధానాలలో ప్రజలను హృదయంలో ఉంచడానికి మార్గనిర్దేశం చేసింది. పనితీరులో దృఢంగా ఉండటమే కాకుండా కరుణ స్ఫూర్తితో కూడిన రంగాన్ని నిర్మించడానికి మోదీ దిశానిర్దేశం స్ఫూర్తినిస్తుందని కేంద్ర మంత్రి అన్నారు. భారతదేశ బలం దాని కార్మికుల ఐక్యత, దాని దృక్పథంలోని స్పష్టతలో ఉందని బొగ్గు పరివార్ కలిసి నిరూపించింది. మన సోదరభావంలోని ప్రతి సభ్యునికి కొత్త ప్రమాణాలను నిర్దేశించడానికి, బలమైన, సురక్షితమైన భవిష్యత్తును నిర్మించడానికి కృషి చేస్తూనే ఉంటామన్నారుప్రధాని మోదీ చెప్పినట్లుగా, "సంస్కరణ, పనితీరు, పరివర్తన అనే మంత్రం ద్వారా మార్గనిర్దేశం చేసిన భారతదేశం ఇప్పుడు ప్రపంచాన్ని నెమ్మదిగా వృద్ధి పట్టు నుండి విముక్తి పొందేలా సహాయపడే స్థితిలో ఉంది." ఈ మాటలు బొగ్గు రంగం పురోగతి, సంక్షేమం రెండింటికీ మూలస్తంభంగా ఉండేలా చూసుకుంటూ, నూతన దృఢ సంకల్పంతో ముందుకు సాగడానికి మనకు స్ఫూర్తినిస్తాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

# నాటో చీఫ్? వ్యాఖ్యలు పూర్తిగా అవాస్తం

న్యూఢిల్లీ: నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుటె వ్యాఖ్యలకు భారత్? స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది. ఉక్రెయిన్‌తో యుద్ధం విషయంలో ఏవిధంగా ముందుకువెళ్తున్నారనే అంశం గురించి రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను భారత ప్రధాని మోదీ ఆరా తీసినట్లు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించింది. ఆయన చేసిన వ్యాఖ్యలు పూర్తిగా నిరాధారమైనవని భారత విదేశాంగ శాఖ శుక్రవారం ప్రకటన విడుదల చేసింది. ఉక్రెయిన్? యుద్ధం విషయంలో ఎలాంటి చర్చలు జరగలేదని, భవిష్యత్తులో ఇలాంటివి మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించింది.ఉక్రెయిన్? యుద్ధంపై భారత ప్రధాని మోదీ, రష్యా అధ్యక్షుడు పుతిన్? మాట్లాడుకున్నట్లు నాటో చీఫ్? మార్క్ రుటే చేసిన వ్యాఖ్యలు చూశాం. అవన్నీ కూడా పూర్తిగా అవాస్తం, నిరాధారమైనవి. ఏ సమయంలో కూడా ప్రధాని మోదీ, రష్యా అధ్యక్షుడు పుతిన్?తో ఈ విషయంపై మాట్లాడలేదు. అసలు ఇలాంటి చర్చలే జరగలేదు. నాటో లాంటి కీలక సంస్థల నాయకులు బహిరంగంగా మాట్లాడేటప్పుడు బాధ్యతగా వ్యవహరించాలి. ప్రధాని మోదీపై నిరాధార, ఊహాజనిత వ్యాఖ్యలు చేయడం ఆమోదనీయం కాదు. ఇంతకుముందు చెప్పినట్లుగానే భారతీయ వినియోగదారులకు తక్కువ ధరకు అందేలా ఇంధన దిగుమతులు చేసుకుంటాం. భారత జాతీయ ప్రయోజనాలు, ఆర్థిక భద్రతను కాపాడుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాని తెలిపారు. అంతకుముందు ఉక్రెయిన్ యుద్ధంపై నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుటె కీలక వ్యాఖ్యలు చేశారు. మీడియాతో మాట్లాడిన ఆయన, ఉక్రెయిన్‌తో యుద్ధం విషయంలో ఏవిధంగా ముందుకువెళ్తున్నారనే అంశం గురించి రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను భారత ప్రధాని మోదీ ఆరా తీసినట్లు చెప్పారు. రష్యా నుంచి చమురు కొంటున్నందుకు భారత్‌పై సుంకాల భారం పడటంతో పుతిన్ భవిష్యత్ వ్యూహాల గురించి అడిగి తెలుసుకున్నారని ఆయన అభిప్రాయపడ్డారు. "భారత్‌పై అమెరికా విధిస్తోన్న సుంకాలు రష్యాపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. రష్యా నుంచి చమురు కొంటున్నందుకు భారత్ సుంకాలతో ఇబ్బందులు పడుతోంది. దీంతో పుతిన్‌కు భారత్? నుంచి ఫోన్ వెళ్లింది. ఉక్రెయిన్‌తో యుద్ధం విషయంలో ఏవిధంగా ముందుకు వెళ్లనున్నారనే దానిపై పుతిన్‌ను నరేంద్ర మోదీ ఆరా తీశారు" అని రుటే అన్నారు. మరోవైపు రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తుందన్న కారణంతో భారత్‌పై మొదటగా 25శాతం సుంకాలు విధించింది అమెరికా. ఆ తర్వాత వాటిపై మరో 25శాతం పెనాల్టీ విధించి మొత్తం 50శాతానికి చేసింది. ఇలా కొనుగోలు చేయడం ద్వారా ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధానికి భారత్, చైనాలు నిధులు సమకూరుస్తున్నాయని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విమర్శిస్తున్నారు. రష్యా కూడా యుద్ధాన్ని ముగించడానికి సిద్ధంగా లేదని, ఈ రక్తపాతాన్ని ఆపేందుకు మరిన్ని శక్తివంతమైన సుంకాలను విధించడానికి సిద్ధమవుతున్నానని తెలిపారు. నాటో దేశాలు రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తుండటం షాక్‌కు గురిచేస్తుందని ట్రంప్? ఇప్పటికే పలుమార్లు అసహనం వ్యక్తంచేశారు.

# స్థానిక ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి:

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్

ప్రిసైడింగ్ అధికారులు అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణనిబంధనలు పాటిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కు హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ. ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని అన్నారు. అన్ని అంశాలపై అవగాహన పెంచుకొని అధికారులు, సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో ఏవైనా అనుమానాలు, ఇబ్బందులు ఉంటే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఓటర్లకు ఇబ్బంది రాకుండా
పోలింగ్ కేంద్రాల వద్ద సరిపడా స్ట్రాంగ్ రూములు, బ్యాలెట్ బాక్సులు, తాగునీరు, మరుగుదొడ్లు, వీల్ చైర్లు తదితర సౌకర్యాలతో పాటు ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామగ్రి ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎన్నికల వేళ పొరపాట్లకు తావివ్వకుండా ప్రతిక్షణం అప్రమత్తంగా ఉంటూ పారదర్శకంగా వ్యవహరించాలని పేర్కొన్నారు.
స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ. హ్యాండ్ బుక్ లో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. సందేహాలు నివృత్తి చేసుకొని ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేలా కృషి చేయాలన్నారు. చెక్ లిస్ట్ తయారు చేసుకుని నిబద్ధతతో పనిచేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈవో, మాస్టర్ ట్రైనర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత

ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ




ఆళ్లగడ్డ నియోజకవర్గం లో గల 6 మండలాలలో ఉన్నటువంటి ముస్లిం సోదరులకు, మస్జిద్ ఇమాములకు, సెక్యులర్ సోదరులకు ఆళ్లగడ్డ జేఏసీ కన్వీనర్ బీరువాల భాష ఆయిన నేను మీ దృష్టికి ఒక విషయాన్ని తీసుకుని వస్తున్నాను.. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉంది రాజ్యాంగ వ్యతిరేకంగా వక్ఫ్ బోర్డు పై నల్ల చట్టాలను అమలు చేయాలని ప్రయత్నిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధి విధానాలకు నిరసనగా ఆల్ ఇండియా పర్సనల్ లా బోర్డు వారి పిలుపుమేరకు వచ్చే నెల మూడవ తేదీన శుక్రవారం నాడు భారత్ బంద్ కు ఆల్ ఇండియా పర్సనల్ లా బోర్డు పిలుపునిచ్చింది. వారి పిలుపుకు ఆళ్లగడ్డ జేఏసీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోంది. కావున ఆళ్లగడ్డ నియోజకవర్గంలో గల ముస్లిం సోదరులు, ముస్లిం ధార్మిక పండితులు, రాజకీయ పార్టీల నాయకులు, సెక్యులర్ వాదులు అందరూ కలిసికట్టుగా వచ్చి భారత్ బంద్ ను విజయవంతం చేయాలని కోరుతున్నాను.. ముఖ్యంగా వ్యాపారాలు నిర్వహించుకునే దుకాణదారులు స్వచ్ఛందంగా తమ దుకాణాలను మూసివేసి భారత్ బంద్ కు సంపూర్ణ మద్దతు తెలుపుతారని ఆశిస్తున్నాను.. రాజ్యాంగ వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ప్రజా కంటక పాలన చేస్తున్న బిజెపి పార్టీకి మన నిరసనను తెలియజేద్దాం.. చేయి చేయి కలుపుదాం భారత్ బందును విజయవంతం చేద్దాం. ఇట్లు జేఏసీ కన్వీనర్ బీరువాల భాష.

## తెలంగాణ సాయుధ రైతంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి .

ఉదయం న్యూస్ వనపర్తి



సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించిన. వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి .తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని వనపర్తి జిల్లా కేంద్రంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి వనపర్తి పట్టణం కొత్త బస్టాండ్ దగ్గర చాకలి ఐలమ్మ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన వీరనారి చాకలి ఐలమ్మ జయంతి నేడు. ఈ క్రమంలోనే ఆమె చేసిన పోరాటాన్ని స్మరించుకుంటూ రాష్ట్ర వ్యాప్తంగా ఆమె విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పిస్తున్నారు. ఈ క్రమంలోనే చాకలి ఐలమ్మ ని స్మరించుకుంటూ ఆమెకు ఘనంగా నివాళు లర్పిస్తున్నాము .తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ ధీరత్వానికి, తెలంగాణ నేల పోరాట పటిమకు ప్రతీక అని కొనియాడారు. భూమి కోసం, భుక్తి కోసం తిరుగుబాటు చేసి నిరంకుశ పాలనపై దండెత్తిన చాకలి ఐలమ్మ పోరాటం, త్యాగం చిరస్మరణీయమని అన్నారు. చాకలి ఐలమ్మ స్ఫూర్తిని ప్రపంచానికి చాటే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక చొరవతో ఐలమ్మ జీవిత చరిత్రను ప్రతి ఒక్కరికి తెలిసే విధంగా కాంగ్రెస్ పార్టీ చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ మాజీ కౌన్సిలర్స్ బ్రహ్మం చారి బి వెంకటేష్ యాదగిరి చీర్ల సత్యం సాగర్ మధు గౌడ్ వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ ఎస్ ఎల్ ఎన్ రమేష్ మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్. ద్వారపోగు వెంకటేష్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి కృష్ణ జీజే శీను మండల్ నాయకులు గోపాల్పేట్ మండల ఇంచార్జ్ సత్యశీల రెడ్డి శ్రీరంగాపురం శ్రీహరి రాజు వనపర్తి గద్దర్ రాజారాం ప్రకాష్ రజక సంఘం జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కానిస్టేబుల్ శిక్షణకు సన్నాహాలు.

### జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రంలో చేస్తున్న ఏర్పాట్లు పరిశీలించి పోలీస్ అధికారులకు పలు సూచనలు చేసిన జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్

బద్వేలు ఉదయం ప్రతినిధి



ఇటీవల ఎంపికైన స్టైపెండరీ క్యాడెట్ ట్రైనీ పోలీస్ కానిస్టేబుళ్ల(ఎస్.సి.టి.పి.సి)కు త్వరలో శిక్షణ ప్రారంభం కానున్న నేపథ్యంలో నగర శివార్లలోని జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రాన్ని (డి.టి.సి) శుక్రవారం కడప జిల్లా ఎస్పీ శ్షెల్కే నచికేత్ విశ్వనాథ్ సందర్శించారు. ఈ సందర్బంగా శిక్షణా కేంద్రంలోని వసతి ఏర్పాట్లను, తరగతి గదులను, కార్యాలయ గదులను, మైదానం, అంతర్గత రహదారులను, బాటిల్ అబ్స్టాకల్స్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి డి.టి.సి ఆవరణలో మొక్కలు నాటి నీరు పోశారు. జిల్లా ఎస్పీ వెంట అదనపు ఎస్.పి (పరిపాలన) శ్రీ కె.ప్రకాష్ బాబు డి.టి.సి డి.ఎస్.పి అబ్దుల్ కరీం, సిబ్బంది ఉన్నారు.జిల్లా పోలీస్ కార్యాలయం, కడప.

# నంద్యాలను ఎయిడ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దండి

జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల, ప్రతినిధి ఉదయం న్యూస్



నంద్యాలను ఎయిడ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రజల్లో సంపూర్ణ అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పిలుపునిచ్చారు. శుక్రవారం నంద్యాల కలెక్టరేట్ ఆవరణలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ%-%ఎయిడ్స్ నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో నంద్యాల జిల్లాకు చేరుకున్న సమగ్ర ఆరోగ్య ప్రచార రథాన్ని ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రజల్లో అవగాహన కల్పించడం ద్వారానే అన్ని రకాల ఆరోగ్య సమస్యలలో 50 శాతం మేర పరిష్కారం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఎయిడ్స్‌తో పాటు ఇతర ఆరోగ్య సమస్యలను కూడా ప్రజలు తేలికగా ఎదుర్కొనగలిగే విధంగా వైద్య సిబ్బంది నిరంతరం కృషి చేయాలని సూచించారు. సమయానికి సరైన మందులు వాడితే వ్యాధులను పూర్తిగా నియంత్రణలో ఉంచవచ్చని, ముఖ్యంగా హెచ్ఐవి మరియు ఎయిడ్స్ విషయంలో ప్రజల్లో సరైన అవగాహన చాలా అవసరమని కలెక్టర్ వివరించారు.సమగ్ర ప్రచార రథంలో అమర్చిన ఎల్ఈడీ స్క్రీన్ ద్వారా హెచ్ఐవి , ఎయిడ్స్, మత్తు పదార్థాలు (డ్రగ్స్), సుఖవ్యాధులు, పునరుత్పత్తి భాగాల వ్యాధులు, చికిత్స విధానాలు, హెచ్ఐవి పరీక్షలు, ఏఆర్టి మందులు, రక్తదానం వంటి అంశాలపై ప్రజలకు ప్రత్యక్షంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఈ రథం ప్రతి గ్రామం, పట్టణంలోని రద్దీ ప్రదేశాలు, హైరిస్క్ ప్రాంతాలకు చేరి విస్తృతంగా ప్రచారం చేస్తుందని పేర్కొన్నారు.లి
జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ %ౠ% క్షయ వ్యాధి అధికారి డాక్టర్ శారదా బాయి మాట్లాడుతూ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సమితి మార్గదర్శకత్వంలో ఏపీ సాక్స్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లాలో స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఈ ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హైరిస్క్ ప్రాంతాలు, రద్దీ ప్రదేశాలు, గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టితో 15 రోజులపాటు ఈ ప్రచార రథం ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో డాక్టర్ వెంకటరమణ, వైద్య అధికారులు డా. కాంతారావు నాయక్, డా. అవినాష్ రెడ్డి, డా. తేజస్విని, డా. నౌషీన్, ఏపీ సాక్స్ ప్రోగ్రామ్ గణాంక అధికారి దేవిశంకర్ గౌడ్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు నాగరాజు, వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఓ వాటర్ ప్లాంట్లలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి

### భద్రతా ప్రమాణాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

### గ్రామీణ 364, పట్టణ 214 ఆర్ఓ ప్లాంట్లలో ముమ్మర తనిఖీలు నిర్వహించి నీటి నమూనాలను ల్యాబ్ లకు పంపండి

జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్



జిల్లా ప్రజలకు సురక్షితమైన త్రాగునీరు అందించేందుకు అన్ని ఆర్ఓ వాటర్ ప్లాంట్లు క్రమం తప్పకుండా నాణ్యతా పరీక్షలు నిర్వహించి, బి ఐ ఎస్ ప్రమాణాలను ఖచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆర్డబ్ల్యూఎస్, పబ్లిక్ హెల్త్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఆర్ఓ ప్లాంట్ల భద్రతా ప్రమాణాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో అధిక వర్షాల కారణంగా ప్రజలు ఎలాంటి అనారోగ్యం బారిన పడకుండా ఉండేందుకు గాను గ్రామీణ ప్రాంతాలలో ఉన్న 364 ఆర్ఓ ప్లాంట్లు, పట్టణ ప్రాంతాలలో ఉన్న 214 ఆర్ఓ వాటర్ ప్లాంట్లలో ముమ్మర తనిఖీలు నిర్వహించి నీటి నమూనాలు సేకరించి ల్యాబ్ లకు పంపాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందుకు సంబంధించి త్రాగునీటిని పరీక్షించే 13 పారామీటర్లైనా క్లోరైడ్, ఫ్లోరైడ్, టర్బిడిటీ, ఐరన్, నైట్రేట్, రంగు, వాసన, టోటల్ హార్డ్నెస్, ఆల్కలినిటీ, ఈకొలై బ్యాక్టీరియా, పిహెచ్, హెచ్2ఎస్ వైల్, కెమికల్ తదితర పరీక్షలు క్రమం తప్పకుండా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు.
ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ఆర్ఓ వాటర్ ప్లాంట్లలో నిర్దేశించిన ప్రమాణాలకు తక్కువగా ఉన్నా లేదా ఎక్కువగా ఉన్న సదరు ఆర్ఓ వాటర్ ప్లాంటులను సీజ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్లాంట్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడం, ర్యాపిడ్ ఫిల్టరేషన్ సిస్టమ్ లను సమయానికి మార్చడం, కంటైనర్లను శు భ్రపరచడం వంటి అంశాలు తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ వివరించారు. బి ఐ ఎస్ ప్రమాణాలకు విరుద్ధంగా నీరు సరఫరా చేయడం, ఆరోగ్యానికి హానికరమైన స్థాయిలో కలుషిత నీరు అందించడం,
లైసెన్స్ లేకుండా ప్లాంట్ నడపడం తదితర నిబంధనలు సంబంధిత ఆర్ఓ ప్లాంట్‌ను సీజ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు.లిప్రజల ఆరోగ్యం విషయంలో ఎటువంటి రాజీ లేదని, త్రాగునీరు నాణ్యతలో నిర్లక్ష్యం సహించబోమని కలెక్టర్ గట్టి హెచ్చరికలు జారీ చేశారు.

# మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి.

ఉదయం న్యూస్ వనపర్తి.



శుక్రవారం పలువురు మృతుల కుటుంబాలను పరామర్శించారు.శ్రీరంగాపురంలో.శ్రీరంగపురం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వహీద్ తల్లి మెహ్రూన్ భీ మృతి చెందిందన్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శు క్రవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారుమృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు మెహ్రూన్ బీ మృతి గల కారణాలను అడిగి తెలుసుకున్నారురాజపేట..లోవనపర్తి మండలం రాజపేట పెద్దతండకు చెందిన హన్యా నాయక్ మృతి చెందారని తెలుసుకున్న ఎమ్మెల్యే వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.వయసు పైబడిన పెద్దాయన అనారోగ్యంతో మృతి చెందారని కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కు వివరించారు.మృతుడు హన్య నాయక్ మృతదేహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులు అర్పించారులిబిజగత్పల్లి లో.పెద్దమందడి మండలం జగత్పల్లి గ్రామానికి చెందిన లక్ష్మీ దేవమ్మ మృతి చెందారని తెలుసుకున్న ఎమ్మెల్యే గ్రామంలోని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి లక్ష్మీదేవి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆమె మృత మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.వనపర్తి పట్టణంలో..వనపర్తి పట్టణంలోని కేడిఆర్ కు చెందిన నందిమల్ల శ్రీనివాసులు మృతి చెందాడంతో శుక్రవారం శాసనసభ్యులు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతదేహానికి పూలమాల విషయం నివాళులు అర్పించారులిబి
వనపర్తి పట్టణం 6వ వార్డు లో వనపర్తి పట్టణం
6వ వార్డుకు పుట్ట ఆంజనేయులు సతీమణి పుట్ట వరలక్ష్మి మృతి చెందడంతో విషయం తెలుసుకున్న శాసనసభ్యులు వారి నివాసం వద్దకు చేరుకొని వరలక్ష్మి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, వనపర్తి పట్టణ మాజీ కౌన్సిలర్లు, శ్రీరంగపురం మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిఎస్టీ 2.0 ద్వారా సామాన్య ప్రజానికానికి ఊరట

### వాతావరణ మార్పులపై అప్రమత్తంగా ఉండాలి

జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల, ప్రతినిధి ఉదయం న్యూస్



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న జిఎస్టీ 2.0 (సూపర్ జిఎస్టీ %-% సూపర్ సేవింగ్స్) ద్వారా సామాన్య ప్రజలకు ఊరట లభించిందని, ఈ విషయం పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. శు క్రవారం విజయవాడ సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అన్ని జిల్లాల జిల్లా కలెక్టర్లతో జిఎస్టీ 2.0 (సూపర్ జిఎస్టీ-సూపర్ సేవింగ్స్), కుసుమ్/సోలార్ సంస్థలకు భూకేటాయింపులు, వాతావరణ మార్పులపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.లివీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిఎస్టీ తగ్గింపు వల్ల సామాన్య ప్రజలు నేరుగా లబ్ధి పొందుతారని, దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రముఖ కూడళ్లలో హోర్డింగులు, వాల్ పోస్టర్లు ఏర్పాటు చేయాలని వాణిజ్య పన్నుల శాఖ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌కు వచ్చే ప్రజలకు తెలిసేలా కూడా హోర్డింగులు ఏర్పాటు చేయాలని చెప్పారు. మండల, గ్రామ స్థాయిలో జరిగే కార్యక్రమాల్లో జిఎస్టీ తగ్గింపు వివరాలను ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా తెలియజేయాలని, ప్రజా ప్రతినిధులను కూడా ఈ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయాలని సూచించారు. సెప్టెంబరు 25 నుండి అక్టోబరు 19 వరకు జరిగే వివిధ అవగాహన కార్యక్రమాల ద్వారా జిఎస్టీ లబ్ధి ప్రజలకు తెలియజేయాలని సూచించారు. స్థానిక వ్యాపారస్తులతో కలిసి జిఎస్టీ పరిధిలోకి వచ్చే వస్తువులపై స్టాల్స్ ఏర్పాటు చేసి మేళాలను నిర్వహించాలన్నారు. జిఎస్టీ 2.0కు సంబంధించి మొబైల్ యాప్ లో అధికారులు మాత్రమే కాకుండా ప్రజలు కూడా నమోదు కావాలని కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా వాతావరణ మార్పుల దృష్ట్యా తుఫానులు, భారీ వర్షాలు ఎదురయ్యే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆమె ఆదేశించారు.అంతకుముందు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, జిఎస్టీ 2.0 వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని, ఆరోగ్య భీమా, క్యాన్సర్ నివారణ ఔషధాలపై పూర్తిగా జిఎస్టీ రద్దు చేయడం ద్వారా ప్రజలకు ఉపశమనం లభిస్తుందని తెలిపారు. జిఎస్టీ క్యాల్కులేటర్ ఉపయోగించి వస్తువులపై ఎంత మేర ఆదా అయిందో తెలుసుకోవచ్చన్నారు. అన్ని జిల్లాలలో జిఎస్టీ చాంపియన్లుగా జాయింట్ కలెక్టర్లను నియమించామని, వారి కార్యాలయాల్లో ప్రత్యేక కంట్రోల్ రూములు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు.
కుసుమ్/సోలార్
సంస్థలకు సంబంధించి పెండింగ్ భూకేటాయింపులు తక్షణమే పూర్తి చేయాలని కూడా కలెక్టర్లను ఆదేశించారు. రానున్న రోజుల్లో మోస్తరు నుండి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని, పునరావాస కేంద్రాలు సిద్ధంగా ఉంచాలని సూచించారు. పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయాలని, ముఖ్యంగా మత్తు పదార్థాల నివారణలో జిల్లా ఎస్పీతో సమన్వయం చేస్తూ ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు.లివీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, డిఆర్ఓ రాము నాయక్, వాణిజ్య పన్నుల శాఖ డిప్యూటీ కమిషనర్ మురళీ మనోహర్, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# బద్వేలు టిడిపి మునిసిపల్ పార్టీ అధ్యక్షుడు వెంగల రెడ్డికీ మాతృ వియోగం

**పరామర్శించిన డీసీసీబీ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేలు నియోజకవర్గం గోపవరం మండలం వల్లెరవారిపల్లె గ్రామ వాస్తవ్యులు తెలుగుదేశంపార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు గుర్రంపాటి వెంగల్ రెడ్డి తల్లి సుబ్బమ్మ స్వర్గస్తులైనారు.
ఈ విషాద వార్త తెలుసుకున్న కడప జిల్లా డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి వారి పార్థివదేహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అలాగే కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమములో బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ముఖ్యనేతలు తదితరులు పాల్గొనడం జరిగినది.

## డిగ్రీ ప్రవేశాలకు రెండో విడత దరఖాస్తుల ఆహ్వానం:

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**




ప్రిన్సిపల్ డాక్టర్ ఇంద్రావతి:శిరివెళ్ళ :-మండలం ఎర్రగుంట్ల గంగుల తిమ్మారెడ్డి డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ ఇంద్రావతి తెలిపారు. ఈనెల 26 నుంచి 29 వరకు ఆన్లైన్లో దరఖాస్తుల స్వీకరణ జరుగుతుందన్నారు ఎస్సీలు, రూ.200, బీసీలు రూ.300, ఇతరులు రూ.400, ఫీజు చెల్లించాలని. బి ఎ, బీఎస్సీ, బీకాంలో, కంప్యూటర్, జువాలజీ, హిస్టరీ, కెమిస్ట్రీ కోర్సులు ఉన్నాయన్నారు. దసరా సెలవులు అనంతరం ఆరో తేదీ నుంచి తరగతులు ప్రారంభ అవుతాయన్నారు.

## బద్వేలు టిడిపి మునిసిపల్ పార్టీ అధ్యక్షుడు వెంగల రెడ్డికీ మాతృ వియోగం

**పరామర్శించిన డీసీసీబీ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేలు నియోజకవర్గం గోపవరం మండలం వల్లెరవారిపల్లె గ్రామ వాస్తవ్యులు తెలుగుదేశంపార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు గుర్రంపాటి వెంగల్ రెడ్డి తల్లి సుబ్బమ్మ స్వర్గస్తులైనారు. ఈ విషాద వార్త తెలుసుకున్న కడప జిల్లా డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి వారి పార్థివదేహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అలాగే కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమములో బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ముఖ్యనేతలు తదితరులు పాల్గొనడం జరిగినది.

## శ్రీమతి కసెట్టి సుబ్బమ్మ బాలాజీ మర్చంట్స్ కళ్యాణ మండపం దేవస్థానంలో విశ్వశాంతి కొరకు మహా చండీయాగం

**దేవస్థానం ఉపాధ్యక్షులు కశెట్టి చంద్రశేఖర్**

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**




శ్రీమతి కశెట్టి సుబ్బమ్మ బాలాజీ మర్చంట్స్ కమిటీ కళ్యాణమండపం దేవస్థానంలో ఆలయ అర్చకులు ఈశ్వర నిఖిలేష్ శర్మ అర్చకత్వంలో విశ్వశాంతి కొరకు మహా చండీయాగాన్ని 25 జంటలతో నిర్వహించడం జరిగినది వానలు బాగా కురవాలి రైతులు సుభిక్షంగా ఉండాలి దేశ రక్షణ కోసం దేశ ప్రజలందరూ కూడా ఆయురారోగ్య ఐశ్వర్యాలతో సుఖసంతోషాలు జీవించాలి అని సంకల్పం తీసుకోవడం అయినది దేవస్థానం ఉపాధ్యక్షులు కసెట్టి చంద్రశేఖర్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూఈ యాగానికి ముఖ్య అతిథులుగా12వ వార్డు కౌన్సిల్ ఖండే శ్యాంసుందర్ లాల్ నంద్యాల బిజెపి జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు జిల్లా ఉపాధ్యక్షులు సెగిరెడ్డు ఉపేంద్రనాథ్ రెడ్డి
ప్రముఖ వ్యాపారవేత్త గెలివి రామకృష్ణ దేవస్థానం అధ్యక్షులు కశెట్టి కృష్ణమూర్తి,కార్యదర్శి నారాయణ శ్రీనివాస కుమార్ కోశాధికారి దుద్దేల సురేష్ బాబు, ఉపాధ్యక్షులు కశెట్టి చంద్రశేఖర్
కమిటీ సభ్యులు లగిసెట్టి నవీన్, బొగ్గరపు వంశీకృష్ణ, మలిపెద్ది శ్రీకాంత్, కోప్పర్ల శీను, అడ్డగాళ్ల చంద్ర శేఖర్, ఋషి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి నమోస్తుతే

**మహాలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



తుగ్గలి మండల పరిధిలోని గల గిరిగెట్ల గ్రామం నందు దేవి శరన్నవరాత్రి వేడుకలలో భాగంగా 5వ రోజున మహాలక్ష్మి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. శుక్రవారం రోజున గిరిగెట్ల గ్రామంలోని బసవేశ్వర దేవాలయం నందు దేవీ నవరాత్రుల ఉత్సవాలను మఠం గిరిబసవరాజు స్వామి ఆధ్వర్యంలో మఠం శంకర స్వామి,మఠం సతీష్ శర్మ లు మహాలక్ష్మి కు నూతన వస్త్రాలను ధరింపజేసి,ప్రత్యేక పూలతో అలంకరించి అమ్మవారుకు కుంకుమార్చనలను నిర్వహించారు. అనంతరం అమ్మవారికి ధూప దీప నైవేద్యాలను సమర్పించి భక్తులకు కాత్యాయని దేవి ప్రసాదాన్ని వితరణ చేశారు. అనంతరం పంచభూతాల సాక్షిగా మహాలక్ష్మి మంత్రోచ్చారణతో భక్తులకు ప్రత్యేక హెూమాలను నిర్వహించారు. అనంతరం వేద పండితులు మాట్లాడుతూ దేవీ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని,ప్రతిరోజు అమ్మవారు వివిధ రూపాలలో భక్తులకు దర్శనమిస్తున్నారని వారు తెలియజేశారు. ఆసక్తిగల భక్తులు దేవీ నవరాత్రి ఉత్సవాలలో పాలుపంచుకోవచ్చని వారు తెలియజేశారు. అమ్మవారి కృపా కటాక్షాలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో,మంచి పాడిపంటలతో ఆయురారోగ్యాలతో ఉండాలని హెూమాలను నిర్వహిస్తున్నట్లు అర్చకులు మఠం శంకర స్వామి,సతీష్ శర్మ లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల సమగ్రాభివృద్ధికి పీఎం మోడీ కృషి

**మహానంది క్షేత్రంలో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొన్న నంద్యాల జిల్లా బీజేపీ అధ్యక్షుడు అభిరుచి మధు**

**చెంచుగూడెంలో మహిళలకు చీరలు పంపిణీ**

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**



నరేంద్ర మోడీ జన్మదినం పురస్కరించుకొని సేవ పక్వాడ్ ,పక్షోత్సవాలలో భాగంగా అనేక సేవా కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు నంద్యాల జిల్లా బీజేపీ అధ్యక్షుడు అభిరుచి మధు పేర్కొన్నారు. మహానంది ఆలయం లోని గోశాలలో బీజేపీ జాతీయ మైనార్టీ మోర్చా కార్యవర్గ సభ్యురాలు మోమిన్ షబానా,బీజేపీ మండల అధ్యక్షుడు కేఈ కిరణ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గోశాల ఆవరణలో పరిశు భ్రత కార్యక్రమాలు చేపట్టారు. ముందుగా వారు శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివారిని దర్శించుకుని అభిషేకార్చన పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం ఆలయ పర్యవేక్షకులు శశిధర్ రెడ్డి స్వామివారి శేషవస్త్రంతో సత్కరించగా,వేద పండితులు వేద ఆశీర్వాదం అందించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం మహానంది సమీపంలోని గిరిజన గూడెంను సందర్శించారు. గిరిజన మహిళలకు చీరల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనులకు బీజేపీ జాతీయ మైనార్టీ మోర్చా కార్యవర్గ సభ్యురాలు మోమిన్ షబానా చీరలు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. గిరిజనుల సమగ్రాభివృద్ధికి పీఎం నరేంద్ర మోడీ విశేష కృషి చేస్తున్నారని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వంలో, గిరిజన సాధికారత,అభివృద్ధి గొప్ప పురోగతిని సాధించాయన్నారు. గిరిజన జాతికి చెందిన మహిళను రాష్ట్రపతి చేసిన ఘనత పీఎం నరేంద్ర మోడీకి దక్కుతున్నన్నారు.
ముఖ్యంగా గిరిజన సంక్షేమానికి పీఎం జన్మాన్ వంటి అనేక కార్యక్రమాలను ప్రధానమంత్రి ప్రారంభించారని గుర్తు చేశారు. ఇతర పార్టీల నాయకులు రాగా కాకుండా తన జన్మదినంను అంగు ఆర్భాటం లేకుండా గిరిజన ప్రాంతాలను నాయకులు సందర్శించి వారి యోగా క్షేమలు ఆరా తీసి ,జీవన ఆర్థిక పరిస్థితులు మెరుగుపరిచేందుకు కృషి చేయాలని ప్రధాని మోడీ తెలిపారన్నారు.
త్వరలో మరొకసారి గిరిజన గూడెంను సందర్శించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉప అధ్యక్షుడు ఉపేంద్ర రెడ్డి, నంద్యాల జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ చింతా నాగేశ్వరావు,బండి ఆత్మకూరు మండలం బిజెపి అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు బాలముని, శ్రీనివాస్ రెడ్డి,మండల నాయకులు సుబ్బారెడ్డి,ప్రసాద్,బందెల సురేష్ ,రామ సుబ్బయ్య,బాలకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# పీజీఆర్ఎస్ కు వచ్చిన ప్రతి సమస్య పరిష్కారం కావాలి

**అర్జిదారులు మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలి**

**పీజీఆర్ఎస్ కు 121 వినతులు**

**అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్**

**ఉదయం న్యూస్ ప్రతినిధి అల్లూరి పాడేరు, సెప్టెంబర్ 26**




: ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ( పీజీఆర్ఎస్ ) వచ్చిన ప్రతి సమస్య పరిష్కారం కావాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ జిల్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన పీజీఆర్ఎస్ జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి వినతులను కలెక్టర్ స్వీకరించగా, ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి తిరుమణి శ్రీపూజ, సహాయ కలెక్టర్ సాహిత్, జిల్లా రెవెన్యూ అధికారి కె పద్మలత ఇందులో భాగస్వామ్యులయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ రోజు నిర్వహించిన పీజీఆర్ఎస్ కు 121 వినతులు అందాయని తెలిపారు. తమ సమస్యలు పరిష్కారం అవుతాయనే నమ్మకంతో ప్రజలు మన దగ్గరకు వస్తారని, ఆ నమ్మకాన్ని ప్రతి అధికారి నిలబెట్టుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. ప్రతి అర్జీని క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్జీలన్నీ నిర్దేశిత గడువులోగా పరిష్కారం కావాలని, ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కారం చేయడం వలన అర్జీలు పెండింగ్ ఉండబోవని చెప్పారు. పరిష్కారం అయిన వినతుల పట్ల అర్జీదారులు తమ సంతోషాన్ని వ్యక్తపరచాలని, ఆ దిశగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అర్జిదారులు మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలి, అర్జీలు నేటికీ పరిష్కారం కాకపోయినా, ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చన్నారు. అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి %వీవవనిశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ% (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ ను సంప్రదించవచ్చు అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. నిర్దేశిత గడువులోగా పూర్తి కాని ధరఖాస్తులపై ఆరాతీసి ప్రతీ శుక్రవారం పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తూల పరిశీలనా కార్యక్రమం సోమవారం చేపట్టి త్వరితగతిన పరిష్కారం చూపాలన్నారు.

**స్వీకరించిన ఫిర్యాదులు కొన్ని**

పెద్దబయలు మండలం ఇంజిర పంచాయతీ సర్పంచ్ గెమ్మెలి రమణమ్మ తమ పంచాయతీ పరిధిలో సుజ్జరీ, తులం, కుమారీ గుంట, కొండ్రు తదితర 8 గ్రామాలకు గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారుజి. మాడుగుల మండలం వంజరి పంచాయితీకి చెందిన గెమ్మెల చిన్ని తనకు సంబంధించిన
జన్మన్ ఇల్లు ప్రపోజ్ స్థలంలో ఉన్నందున బిల్లు పెట్టడం అవదని సాంకేతిక కారణాలు ఉంటే సరిచేసి ఇళ్ళు కట్టుకోవడానికి అవకాశం కల్పించవ లసినదిగా కోరుతూ దరఖాస్తు అందజేశారుపెద్దబయలు మండలం తాడేవిదిగ్రామస్థులు ఎ. మత్స్య రాజు తనకు సంబంధించిన భూమిలో సుమారు 1200 నీలగిరి వృక్షాలు ఉన్నాయని చెట్లు అమ్ముకొనుటకు రెవెన్యూ, అటవీ శాఖల అనుమతులు కోరుతూ దరఖాస్తు అందజేశారుఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి.ఎస్ నందా, డిఆర్డిఎ పిడి వి.మురళీ, ప్రత్యేక ఉప కలెక్టర్ ఎం.వి.ఎస్. లోకేశ్వర రావు,ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి ఝాన్సీ రామ్ పడాల్, ఆర్అండ్బి ఇఇ బాలసుందర బాబు, ట్రైబల్ వెల్ఫేర్ ఉప సంచాలకులు పి.బి.కె పరిమళ, డివిజనల్ పంచాయతీ అధికారి పిఎస్ కుమార్, ఐటిడిఎ పరిపాలనాధికారి ఎం.హేమలత పలువురు తాహాసిల్దార్లు తదితరులు ఉన్నారు.

## శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి రథోత్సవం



**బ్రహ్మంగారిమఠం. ఉదయం ప్రతినిధి**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ కనుమ పోలేరమ్మ ఆలయం వద్ద ప్రతి ఆదివారం,శుక్రవారం,మంగ్లవారం రోజున శ్రీ అమ్మవారి గుడి చుట్టూ శ్రీ కనుమ పోలేరమ్మ ఉత్సవ విగ్రహాన్ని ఊరేగింపుగా రథోత్సవం చేయడం జరుగుతుంది. శుక్రవారం కనుమ అమ్మవారి రథంను భక్తులచే రథోత్సవంను నిర్వహించాము. ఈ అవకాశాన్ని భక్తులందరూ ఉపయోగించుకొని శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి ఆశీస్సులు పొందాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పూజారి ప్రసాద్ సిబ్బంది మిథున్,చిన్న సుబ్బారాయుడు ,నాగలింగాచారి ,భక్తులు తదితరులు పాల్గొన్ని రథోత్సవంను జయప్రదం చేశారు.

## మఠాధిపతి అంశంపై అందరూ సలహాలు అభిప్రాయాలు తెలియజేయండి

**కడప జిల్లా..బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



ఆంధ్రప్రదేశ్ లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం బ్రహ్మంగారి మఠం పీఠాధిపతి నియామకంలో మొదలైన చర్యలు..ధార్మిక పరిషత్ నియమించిన ప్రత్యేక అధికారి ఆజాద్ ప్రకటన..బ్రహ్మంగారిమఠం పీఠాధి పతి నియామకం కొరకు సంప్రదా యానికి చెందిన పీఠాధిపతులు, భక్తులు,శిష్యులు ఆశావహుల నుండి అభిప్రాయాలు, సలహాలు సేకరించనున్న ప్రత్యేక అధికారి ఆజాద్..అక్టోబర్ 28వ తేదీ 11 గంటలకు బ్రహ్మంగారిమఠంలో సమావేశం నిర్వహించనున్న చంద్రశేఖర్ ఆజాద్..సమావేశానికి హాజరయ్యే వ్యక్తులు వారి అమూల్యమైన సలహాలను సూచనలను ఆధారాలతో లిఖితపూర్వకంగా,మౌఖికంగా క్లుప్తంగా తెలియజేయవలసిందిగా కోరారు..ఈ సమావేశంలో సూచనలు అభిప్రాయాలను ధార్మిక పరిషత్ కు సమర్పించనున్న ప్రత్యేక అధికారి.

## అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా



**ఉదయం న్యూస్ ఉయ్యాలవాడ**

ఉయ్యాలవాడ మండలం, నర్సిపల్లే వైఎస్ఆర్సిపి గ్రామ సర్పంచ్ పల్లె గురు ప్రసాద్ రెడ్డి గారి తండ్రి మరియు మాజీ సర్పంచ్ శ్రీ మద్దిలేటి రెడ్డి గారు అనారోగ్యంతో బాధపడుతూ నంద్యాలలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి తిరిగి రావడం జరిగింది. విషయం తెలుసుకొని వారిని పరామర్శించి మరియు వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చిన "మాజీ శాసన సభ్యులు శ్రీ గంగుల బ్రిజేంద్రరెడ్డి గారు"......

## ఆరోగ్య జాగ్రత్తల పట్ల ప్రజలకు అవగాహన

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, సెప్టెంబర్ 26 :**



పిడుగురాళ్ల మండలం జానపాడు గ్రామంలో రోజువారి జ్వరాల సర్వేలో భాగంగా శుక్రవారం ఒకటవ సచివాలయ పరిధిలో 103 గృహాలను సందర్శించడం జరిగిందని ఆరోగ్య శాఖ సిబ్బంది తెలిపారు. జలుబు దగ్గుతో బాధపడుతున్న వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి మందులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. శుక్రవారం జ్వరాల సర్వే తోపాటు ఫ్రైడే – డ్రైడే కార్యక్రమం కూడా నిర్వహించడం జరిగిందని తెలిపారు. దోమల ద్వారా వ్యాప్తి చెందే డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా మొదలగు వ్యాధులు వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన నివారణ చర్యల గురించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా నీటి కలుషితం వలన
సంభవించు వాంతులు, విరోచనాలు, పచ్చకామెర్లు గురించి ఆరోగ్య సిబ్బంది గ్రామ ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త షేక్ జానీ మీరా, జె.రమాదేవి ఎంపీహెచ్ఏ (యఫ్), ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



## ఘనంగా సన్మానం చేసిన సింగపూర్ తెలుగు సమాజం

**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



ఆత్మకూరు సొసైటీ చైర్మన్ షహాబుద్దీన్ కు ఘనంగా సన్మానం చేసిన సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు.పాములపాడు:- ఆత్మకూరు వ్యవసాయ సహకార పరపతి సంఘం సొసైటీ చైర్మన్ షహబుద్దీన్ ని పాములపాడు మండలంలోని, వేంపేట గ్రామానికి చెందిన సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు మర్యాదపూర్వకంగ కలిసి, శాలువా కప్పి, పూల బొకే చేతికి అందించి శుభాకాంక్షలు తెలియజేసి, అభినందించడం జరిగింది.
ఈ కార్యక్రమం లో సింగపూర్ డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు యువ సైన్యం, నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## ఆర్ధిక సహాయం

**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



ప్రమాదంలో గాయపడిన వేంపెంట గ్రామ టిడిపి కార్యకర్త రవీంద్ర నాయక్ కు 5వేలు ఆర్థిక సహాయం అందించిన సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరావుపాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్త రవీంద్ర నాయక్ ప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకొని సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించి, కుటుంబానికి ధైర్యంగా ఉండాలని తెలుపడం జరిగింది.అనంతరం గాయపడిన రవీంద్ర నాయక్ కు అంతర్జాతీయ సమాజ సేవకుడు %ఁ% సింగపూర్ డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు 5000/- రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.
ఏమి కాదు త్వరగా నయం అవుతుంది, ఇలాంటి సమయాల్లోనే ధైర్యంగా ఉండాలని అంతర్జాతీయ సమాజం సేవకుడు , సింగపూర్ డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు అన్నారు.
ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ బోనపల్లె.సత్యరాజ్, మాజీ ఎంపీటీసీ- శివకుమార్, జీ.సుబ్బరావు, బొమ్మ.రాజేష్, బోనపల్లె.వినయ్, డీలర్-మధు గౌడ్, దారా.జీవన్న, దారా.ప్రసన్న, వేమారెడ్డి, బోనపల్లె.సురేష్, చిన్నస్వామి ఆచారి, ముద్దపాటి.ప్రసాద్, బోనాల.భాస్కర్, మొగిలి శ్రీను, దారా.కిరణ్, చంద్ర, రామచంద్రుడు, పెద్ద రాజయ్య, స్వాములు, నెత్తికొప్పుల.జయన్న, జంబి.శ్రీను, సుంకేసుల.వెంకటరమణ, ఏడిండ్ల.ప్రవీణ్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వనపర్తి వీర వనిత చాకలి ఐలమ్మ గారి జయంతిని ఘనంగా నిర్వహించిన జిల్లా ఎస్పీ

**ఉదయం న్యూస్ వనపర్తి**



మహిళ శక్తికి, ధైర్యానికి ప్రతీక ఐలమ్మత్యాగాలు, ధైర్యం సామాజిక సమానత్వానికి మార్గదర్శకం ఐలమ్మ.తెలంగాణ సాయుద పోరాటంలో ఉవ్వెత్తున ఎగిసే ఉద్యమానికి ఊపిరి పోసి తన ప్రాణాలను త్యాగం చేసి ఉద్యమ స్ఫూర్తి నింపిన వీర వనిత చాకలి ఐలమ్మ ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్. అన్నారు.శుక్రవారం రోజు జిల్లా పోలీసుకార్యాలయంలో చాకలి ఐలమ్మ గారి 131వ జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్. చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులుర్పించారు .ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన ప్రముఖ వీరనారి తెలంగాణ రైతాంగ పోరాటానికి నాంది చాకలి ఐలమ్మ తన చిన్న వయసులోనే భూస్వామ్య వ్యతిరేకంగా శక్తివంతమైన పోరాటాన్ని చేపట్టి, భూములను ఆక్రమించుకున్న నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీర వనిత చాకలి ఐలమ్మ ని స్మరించుకోవడం జరిగింది. “చాకలి ఐలమ్మ తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయ స్థానం సంపాదించారు. సామాజిక న్యాయం కోసం, పేదల హక్కుల కోసం పోరాడిన ఆమె నిజమైన వీరవనిత. ఆమె ధైర్యసాహసాలు, పోరాట స్ఫూర్తి ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం. తెలంగాణ ఆత్మగౌరవం కోసం ఐలమ్మ చేసిన త్యాగాలు ఈ తరం వారికి ఆదర్శం” అని వారి ఆశయాలను కొనసాగించడం మనందరి బాధ్యతని ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్, అదనపు ఎస్పీ, వీరారెడ్డి, డిసిఆర్బీ డిఎస్పీ, ఉమా మహేశ్వర్ రావు కార్యాలయంల ఏఓ, సునందన,
స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, పోలీసు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ చైర్మన్‌ను ఘనంగా సన్మానించిన బిజెపి నాయకులు

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



జర్నలిస్ట్ ఫైల్(శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ పోతుగంటి రమేష్ నాయుడును జిల్లా బిజెపి కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు పెద్దిరెడ్డి చంద్ర ఓబుల్ రెడ్డి మాజీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఈశ్వరయ్యలు పూలమాలవేసి దృశ్యాలువాతో ఘనంగా సన్మానించారు. చైర్మన్ పదవి అవకాశం కల్పించిన బిజెపి అధ్యక్షులు మాధవన్ కు మరియు సీఎం చంద్రబాబు నాయుడు కు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## నకిలీ సందేశాలకు ఎవరూ స్పందించవద్దు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**ఉదయం న్యూస్ వనపర్తి.**



కొందరు సైబర్ నేరగాళ్లు నకిలీ సందేశాలను పంపిస్తున్నారని, వాటికి ఎవరు స్పందించవద్దని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలియజేశారు. సైబర్ నేరగాళ్లపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ నేడొక ప్రకటనలో తెలియజేశారు. ౦84 329196048 అనే నెంబర్ నుంచి పలువురు తహసీల్దార్లకు కలెక్టర్ ఫోటోతో నకిలీ సందేశాలు వెళ్లిన నేపథ్యంలో ఈ ప్రకటన చేసినట్లు తెలిపారు.

## పండుగ సెలవుల్లో పిల్లలపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి జిల్లా ఎస్పీ:

**ఉదయం న్యూస్ వనపర్తి.**



పిల్లల భద్రత మన అందరి బాధ్యత.విద్యార్థులు భవిష్యత్తు భారతావనికి వారె పునాదులని, వారిని కంటికి రెప్పలాగా కాపాడుకోవలసిన భాద్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని ప్రతి సంవత్సరం దసరా సెలవులలో ఎంతో మంది అమాయక విద్యార్థులు ఆకారణంగా ప్రాణాలు పోగొట్టుకొని కన్నా వారికి కడుపుకోత మిగిలిస్తున్నారని కావున తల్లిదండ్రులు తమ పిల్లల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్.,అన్నారు.తల్లితండ్రులు ఈ క్రింది సూచనలు పాటించాలని జిల్లా ఎస్పీపిల్లల కొరకు వారి భవిష్యత్తు కొరకు అహర్నిశలు కష్టపడే తల్లిదండ్రులు సెలవు దినాల్లో పిల్లల రక్షణ పట్ల అప్రమత్తంగా ఉండి ప్రమాదాల బారిన పడకుండా వారిని కాపాడుకోవాలి.బైకుల, కార్ల యొక్క తాళం చెవులు వారికి కనపడే విధంగా పెట్టరాదు. సరదాగా కూడా చేతికి ఇవ్వరాదు. సరదాగా రైడ్ కు వెళ్లివారు ప్రమాదాలకు గురి కావడమే కాక ఇతరుల ప్రాణాలకు హానీ కలిగించకుండా చూడాలి .ఒకవేళ నియమిత కాలం కొరకు మొబైల్ ఫోన్ ఇచ్చినా, వారు ఎవరితో ఛాటింగ్ చేస్తున్నారో గమనిస్తూ ఉండాలి. పేస్ బుక్, వాట్సాప్ లాంటి సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిగత విషయాలు,ఫోటోలు పోస్ట్ చేయవద్దని చెప్పాలి.
తల్లితండ్రులు,పెద్దల పర్యవేక్షణ లేకుండా పిల్లలను దూర ప్రాంతాలకు ,పిక్నిక్ లకు ,టూర్ లకు పంపరాదు. సెలవు దినాల్లో పిల్లలకు ఆసక్తి ఉన్న రంగం లో శిక్షణ ఇప్పిస్తూ,ఇంటిలో ఉన్నప్పుడు సంస్కృతి ,సంప్రదాయాలు మరియు నైతిక విలువల గురించి తెలియజేస్తుండాలి. పండుగ వేళల్లో పిల్లలు ఎక్కడికి వెళ్తున్నారు, ఎవరితో తిరుగుతున్నారు అన్న విషయాలను తల్లిదండ్రులు క్రమం తప్పకుండా గమనించాలి.అలాగే పిల్లలకు మొబైల్ ఫోన్లు ఇవ్వడం వల్ల అపరిచితుల నుండి ఫోన్ కాల్స్ రావచ్చును. దాంతో మోసపూరిత చర్యలు, సైబర్ మోసాలు జరగవచ్చునని హెచ్చరించారు.‘%PREVENTION IS BETTER THAN CURE%μμ అని గుర్తించి, ప్రమాదం జరిగిన తర్వాత బాధపడేకంటే ముందే జాగ్రత్తపడి సంతోషంగా ఉండటం మంచిది ఎస్పీ సూచించారు.

## మహిళల ఆరోగ్యంతో శక్తివంతమైన కుటుంబం:

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**



శుక్రవారం నాడు స్థానిక ఆసుపత్రి నందు స్వస్థ నారి స్వశక్తి పరివార్ అభయాన్ కార్యక్రమాన్ని డాక్టర్ ముఖేష్ మరియు డాక్టర్ ఆంజనేయులు విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 150 మంది మహిళలు కిశోర బాలికలు మరియు ఇతరులు సేవలను పొందారని తెలిపారు .ఈ కార్యక్రమంలో గైనకాలజిస్ట్ డాక్టర్ అనూష గారు మరియు చర్మవ్యాధి నిపుణులు డాక్టర్ శిరీష గారు,కంటి వైద్య విభాగం హాలీం జనరల్ ఫిజీషియన్లు డాక్టర్ ముఖేష్ మరియు ఆంజనేయులు పాల్గొని సేవలు అందించారు . ఈ కార్యక్రమాన్ని లెప్రసీ మరియు టీబీ విభాగం జిల్లా అదనపు వైద్యాధికారిణి శారదాబాయి మేడం ,జిల్లా ఆర్బీఎస్కే ప్రోగ్రాం అధికారి కాంతారావు నాయక్ మరియు జిల్లా ఫ్యామిలీ డాక్టర్ ఫిజీషియన్ నోడల్ అధికారి జగదీష్ చంద్ర రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు వైద్యాధికారిణి శారదాబాయి మేడం మాట్లాడుతూ క్షయ వ్యాధి కేసులను ఫ్రంట్ లైన్ వర్కర్స్ సకాలంలో గుర్తించి ఆరు నెలల పాటు చికిత్స ,పోషకాహారము అందిస్తే ఖచ్చితంగా నివారించ వచ్చు అని తెలిపారు. తదనంతరము స్నేహిత ఫౌండేషన్ వ్యవస్థాపకులు సురేంద్ర నాథ్ రెడ్డి గారు 20 మంది టీబీ రోగులకు నిశ్చయ మిత్ర కార్యక్రమంలో భాగంగా పోషకాహార కిట్లను డొనేట్ చేశారు. ఆర్ బి ఎస్ కే నోడల్ అధికారి డాక్టర్ కాంతారావు నాయక్ మాట్లాడుతూ కిశోర బాలికల్లో ఎదుగుదలలో వచ్చే మార్పులను రక్తహీనత ,ఇతర రుగ్మతలను గుర్తించి సకాలంలో చికిత్స అందించాలని తెలిపారు. మరియు ప్రతి మహిళ మూడు రకాల క్యాన్సర్ పరీక్షలను ఖచ్చితంగా చేయించుకోవాలని తెలిపారు.తదనంతరము డాక్టర్ జగదీష్ చంద్ర రెడ్డిమాట్లాడుతూ జీవన శైలిలో మార్పులు,వ్యాయామము, సకాలంలో వ్యాధి నిర్ధారణ చికిత్స, తీసుకోవడం వల్ల మధుమేహము అధిక రక్తపోటు వ్యాధులను నియంత్రించ వచ్చని తెలిపారు. గ్రామాలలో నిర్వహించే మొబైల్ హెల్త్ క్లినిక్ ను అందరూ సద్వినియోగం చేసుకోవాలని వర్షాకాలంలో ప్రజలే అంటువ్యాధులపై వైద్యాధికారుల సూచనల మేరకు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు మాజీ జడ్పిటిసి యామగుర్రప్ప మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని సూచించారు. మహిళల ఆరోగ్యమే కుటుంబానికి బలం అని తెలిపారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు వారు పోషకాహార స్టాల్ ను నిర్వహించి , పోషకాహారం పై మహిళలకు పిల్లలకు కిశోర బాలికలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలోమైనారిటీ నాయకులు ఫిదా హుస్సేన్ మరియు బాలచంద్రుడు , సిహెచ్ఓ రామ్మోహన్ రెడ్డి పీహెచ్ఎన్ సరస్వతి సూపర్వైజర్ రవికుమార్ శోభారాణి , శివ జ్యోతి, రాజేశ్వరి మరియు అవంతి ఎం.ఎల్ హెచ్ .పీ.లు , ల్యాబ్ టెక్నీషియన్ వెంకటేశ్వర్లు, ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీదేవి, అంగన్వాడీ కార్యకర్తలు ,ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు, మహిళలు, కిశోర బాలికలు మరియు ఇతరులు పాల్గొన్నారు. డాక్టర్ ముకేశ్ మరియు డాక్టర్ ఆంజనేయులు మాట్లాడుతూ వర్షాన్ని లెక్కచేయకుండా వైద్య శిబిరాన్ని విజయవంతం చేసినందుకు సిబ్బందికి అభినందనలు తెలియజేశారు.

## వీరనారి చాకలి ఐలమ్మకు ఘన నివాళి:



**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అని, ఆమె పోరాట స్ఫూర్తి ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. శుక్రవారం చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని ప్రతిమ మల్టీప్లెక్స్ వద్ద ఉన్న ఐలమ్మ విగ్రహానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, నగర పాలిక కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, రజక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు రాచకొండ నరేష్, జిల్లా గౌరవ అధ్యక్షులు కొత్తకొండ రాజయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకొండ శ్రీనివాస్, రాచకొండ కొమురయ్య ,డ్రై క్లీనింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ భూత్కూరి శివకృష్ణ , తిమ్మాపూర్ మండల్ ప్రెసిడెంట్, పున్నం శ్రీనివాస్ , బిజెపి నాయకుడు ఉప్పరపల్లి శ్రీనివాస్, మునిగంటి కుమార్, చింతకుంట గ్రామ శాఖ అధ్యక్షుడు, కిట్టు ,మైలారం శ్రీనివాస్, తడిగొప్పుల సతీష్, మైలారం శ్రీనివాస్, కొల్లూరి కుమార్, కిరణ్, తొట్టి శ్రీనివాస్, మహేష్, గంగిపల్లి రాజు, గంగిపల్లి విష్ణు, గంగిపల్లి నాగరాజు, రాజు, పంతంగి రవి, వల్లంపాటి శ్రీనివాస్ మునిగంటి లింగయ్య బాలరాజ్ వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## టూల్ కిట్లు పంపిణీ

**వనపర్తి జిల్లా వనపర్తి పట్టణంలో ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం ద్వారా లబ్దిదారులకు టూల్ కిట్లు పంపిణీ చేసిన రాజశేఖర గౌడ్ ఉండే కోటి అంజి.**

**ఉదయం న్యూస్ వనపర్తి.**

ప్రధానమంత్రి విశ్వకర్మ యువజన పథకం కింద తాపీ మేస్త్రీలకు కార్పెంటర్లకు లబ్ధిదారులకు టోల్ కిట్లు పంపిణీ చేసిన
బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు రాజశేఖర్ గౌడ్
బిజెపి పట్టణ ఉపాధ్యక్షుడు ఉందే కోటి అంజి పాల్గొని పంపిణీ చేయడం జరిగింది ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం ద్వారా అప్లై చేసిన లబ్ధిదారులు ప్రతి ఒక్కరు ఉపయోగం సద్వినియోగం చేసుకోవాలని రాబోయే రోజుల్లో ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం కింద ఐదు లక్షల వరకు లబ్ధి లోన్ పొందే అవకాశాలు ఉన్నాయని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కడమంచి శివ, ప్రసాద్, నవీన్, వెంకటేష్,రవి మేస్త్రి,మేస్త్రి రాములు, మేస్త్రి మన్యం, కార్పెంటర్ నరేష్, ఇతరులు పాల్గొన్నారు

## మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే మేఘా రెడ్డి .25 రోజుల్లో రూ. 7లక్షల

**ఉదయం న్యూస్ వనపర్తి .**



డెఫ్ అండ్ డెం అమ్మాయికి మిషన్ కోసం రూ.7లక్షల %ూాజ% మంజూరు చేయించిన ఎమ్మెల్యే వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారుగత నెల రోజుల క్రితం వనపర్తి పట్టణం రాయి గడ్డలోని నందమోని బాలరాజు కుమార్తె రేవతి వివాహానికి హాజరయ్యారూ.ఈ సమయంలో పెళ్లి కుమార్తె రేవతి పుట్టుక నుంచి డెఫ్ ఫ్ అండ్ డెం బాధితురాలు అని తెలుసుకున్నా ఆయన మనస్సు చెల్లించిపోయింది.తాను మాట్లాడే మాటలు వినలేకపోయినా ఆ పెళ్లికూతురుకు తన వంతు సహాయంగా ఆమెకు కావలసిన మిషన్ను ఎంత విలువైన సరే ఇప్పిస్తానని మాట ఇచ్చారు.అందుకు అనుగుణంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న ఎమ్మెల్యే కేవలం నెల రోజుల్లో అత్యాధునిక “కాక్లేర్ ఇంప్లాంట్” మిషన్ కు సంబంధించి రూ.7లక్షల విలువైన %ూాజ% నీ మంజూరు చేయించారు కొత్తగా పెళ్లి చేసుకున్న తన కుమార్తె ఎదుటివారి మాటలు వినలేక పోవడం వల్ల తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటుందనీ ప్రతిక్షణం కుమిలి పోతున్న తమకు భగవంతుడు రూపంలో ఎమ్మెల్యే మేఘా రెడ్డి 7లక్షల రూపాయల %ూాజ% నీ మంజూరుచేయించడం పట్ల కుటుంబ సభ్యులు మనస్ఫూర్తిగా.రాష్ట్ర ఆరోగ్యశాఖ మాత్యులు దామోదర రాజనర్సింహ కి ఎమ్మెల్యే మేఘారెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## పలు శుభకార్యాలకు హాజరైన ఎమ్మెల్యే

**ఉదయం న్యూస్ వనపర్తి.**

వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి గురువారం పలు శుభకార్యాలకు హాజరయ్యారు.ఐదు మంది యువకులు కలిసి వనపర్తి పట్టణంలోని టీచర్స్ కాలనీ మెయిన్ రోడ్డు పై ఏర్పాటు చేసుకున్న స్కూటీల విక్రయ షోరూంను ఎమ్మెల్యే ప్రారంభించారు.ఉన్నత చదువులు చదివి ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రయత్నం చేస్తూనే ఇలాంటి స్వయం ఉపాధి అవకాశాలను అందుపుచ్చుకున్న యువకులను ఎమ్మెల్యే అభినందించారు.సమిష్టిగా ఏర్పాటు చేసుకున్న ఈ షోరూం వలన ఈ యువకుల భవిష్యత్తు బాగుంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.అనంతరం పట్టణంలోని %వీదీ% గార్డెన్ లో పెద్దమందడి మండలానికి చెందిన మహమ్మద్ అలీ కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.అనంతరం చిట్యాలలో గల ఓ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన రేవల్లి మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పర్వతాలు మనమడి డోలారోహణ కార్యక్రమాన్ని హాజరైన ఎమ్మెల్యే చిన్నారిని మౌనిక, అనూప్ కుమార్ లను ఆశీర్వదించారు.కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతాంగా విప్లవ అగ్ని చాకలి.ఐలమ్మ.

**ఉదయం న్యూస్ వనపర్తి**



చిట్యాల(చాకలి).ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా నిరంజన్ రెడ్డి స్వగృహంలో బి.ఆర్.ఎస్ శ్రేణులు ఘనంగా నివాళులు అర్పించారు.
ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్ మాట్లాడుతూ భూమికోసం, భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాటం చేసిన తొలి వీరవనిత చిట్యాల.ఐలమ్మ అని కొనియాడారు. తెలంగాణ రైతాంగా విప్లవ అగ్నిగా రగిలి నిజాం సైన్యాన్ని గడగడలాంచి తెలంగాణ విముక్తి కోసం అంకురార్పణ చేశారని ఐలమ్మ ఆశయాలు సాధించడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో గంధం.పరంజ్యోతి,ఉంగ్లం. తిరుమల్,నాగన్న యాదవ్,సూర్యవంశం.గిరి,హేమంత్ ముదిరాజ్, సునీల్ వాల్మీకి,జోహెబ్ హుస్సేన్,వజ్రాల.రమేష్, ఉస్మాన్ పాషా,రాజు తదితరులు పాల్గొన్నారు.

# పెండేకల్ గ్రామ పంచాయతీ కార్యదర్శి గోపాల్ పై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తా

దళిత సర్పంచ్ లీలావతి

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



తుగ్గలి మండల పరిధిలోని పెండేకల్ గ్రామ పంచాయతీ కార్యదర్శి గోపాల్ పై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తానని పెండేకల్ గ్రామపంచాయతీ సర్పంచ్ లీలావతి తెలిపారు.గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ పెండేకల్ గ్రామంలో జరిగే ప్రభుత్వ కార్యక్రమాలకు తనను ఆహ్వానించడం లేదని ఆవేదన చెందారు.తాను ఒక దళిత మహిళా సర్పంచ్ కావడం వల్లే పంచాయతీ కార్యదర్శి గోపాల్ తనను ప్రభుత్వ కార్యక్రమాలకు పిలవకుండా అవమానానికి గురి చేస్తున్నారని ఆమె ఆవేదన చెందారు.గురువారం తమ గ్రామంలోని పాఠశాల వద్ద చెట్లు నాటే కార్యక్రమానికి తనను ఆహ్వానిస్తారని ఇంటి వద్ద ఉన్నానని,అయితే పంచాయతీ కార్యదర్శి గోపాలు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఎంపీడీవో, ఈఓఆర్డి,ప్రజా ప్రతినిధులు కాని వారి చేత చెట్లు నాటించే కార్యక్రమాన్ని ప్రారంభించారని ఆమె ఆవేదన చెందారు.తన సొంత గ్రామంలో జరిగే కార్యక్రమానికి తననే పిలవకపోవడం ఏమిటని ఆమె ఆవేదన చెందారు.ఈ విషయంపై స్థానిక అధికారులకు తెలియజేసిన వారు ఎలాంటి చర్యలు తీసుకోలేదని,అందువల్ల జిల్లా కలెక్టర్ కు స్వయంగా వెళ్లి ఫిర్యాదు చేస్తానని ఆమె తెలిపారు.అవసరమైతే ఎస్సీ, కమిషనర్ కు,మహిళా కమిషనర్ కు కూడా ఫిర్యాదు చేస్తానని ఆమె తెలిపారు.పెండేకల్ గ్రామ పంచాయతీ కార్యదర్శి గోపాల్ పై చర్య తీసుకునే వరకు పోరాడతానని ఆమె తెలిపారు.

# స్వార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బద్వేలు మాస్క్ కమిటీ సెక్రటరీ సోదరుడు మృతి

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



వైఎస్ఆర్సిపి అల్తాఫ్ స్వర్గస్తులైనారు.... ఈయన( వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి బద్వేల్ మాస్క్ కమిటీ సెక్రటరీ బాబీజీ స్వయానా తమ్ముడు) ఈయనకు అల్లా స్వర్గము ప్రసాదించాలని అల్లాను ప్రార్థిస్తూ.

తమరు అందరికీ తెలియజేయడమైనది ఈరోజు మధ్యాహ్నం ఫాతిమా మసీదు నందు జనాజ నమాజు జరుగును

# మైదుకూరు మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన...

**బ్రహ్మంగారి మఠం ఉదయం ప్రతినిధి**



మైదుకూరు మండలం, జాండ్లవరం గ్రామానికి చెందిన, వైఎస్ఆర్సిపి కార్యకర్త, ఆవుల శంకర్ రెడ్డి గారు ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదానికి గురై బెంగళూరులో చికిత్స పొంది సొంత గ్రామానికి చేరుకుని విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకొని, జాండ్లవరం చేరుకొని, ప్రమాదానికి గల కారణాలు ఏమిటని అడిగి, జాగ్రత్తగా ఉండాలని, తగిన విశ్రాంతి తీసుకోవాలని వైఎస్ఆర్సిపి రాష్ట్ర క్రమశిక్షణ సంఘం అధ్యక్షులు మైదుకూరు మాజీ శాసనసభ్యులు శెట్టిపల్లి రఘురాం రెడ్డి గారు సూచించారు. శుక్రవారం మైదుకూరు నియోజకవర్గంలో మోడీ శాసనసభ్యులు సుడిగాలి పర్యటన చేశారు ఈ సందర్భంగా చనిపోయిన వారిని పరామర్శిస్తూ కొత్తగా పెళ్లైన నూతన గంటలను ఆశీర్వదిస్తూ బిజీ బిజీగా గడిపారు.తిప్పిరెడ్డి పల్లె పంచాయతీ కొత్తపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్సి నేత నాగయ్య గారూ మృతి చెందిన విషయం తెలుసుకుని, ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాక్షించారు. చాపాడు మండలం, కేతవరం గ్రామానికి చెందిన, వైఎస్ఆర్సిపి నాయకులు గొడుగు చంద్ర మరియు వారి ధర్మపత్ని గొడుగు అన్నమ్మ గారి కుమారుడు గొడుగు చిన్న రాజా వధువు సంధ్య , పరిశుద్ధ వివాహ వేడుకల్లోబి బిపాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.మైదుకూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు గౌరవనీయులు, పెద్దలు వైయస్సార్సీపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ అధ్యక్షులుశ్రీ శెట్టిపల్లె రఘురామిరెడ్డి తోపాటు ఈ కార్యక్రమంలో మైదుకూరు మండల ఉపాధ్యక్షులు ఊటుకూరు రఘురామిరెడ్డి గారు, కడప బీసీ సెల్ అధ్యక్షులు నేట్లపల్లి శివరాం గారు, ముత్యాల ఎల్లారెడ్డి గారు, నరసింహారెడ్డి గారు, దశరథ రామిరెడ్డి గారు మరియు ప్రజలు,మైదుకూరు మండల నాయకులు పాల్గొన్నారు.చాపాడు మండల అధ్యక్షులు తెలిదల లక్ష్మయ్య,మాజీ సర్పంచ్ నారాయణ రెడ్డి, అన్నవరం రామ్మోహన్ రెడ్డి, పల్లవోలు ప్రసాద్,కేతవరం జయరాజు,నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు..

# సిపిఎం రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

**బద్వేలు ఉదయం ప్రతినిధి**




సిపిఎం బద్వేల్ ప్రాంతీయ రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.శివకుమార్ బద్వేల్ టౌన్ కార్యదర్శి శ్రీనివాసులు పార్టీ సభ్యులకుపిలుపునిచ్చారు. శుక్రవారం నాడు బద్వేల్ టౌన్ సుందరయ్య భవన్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలోవారు మాట్లాడుతూబద్వేల్ నియోజక వర్గం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని పాలకుల నిర్లక్ష్యం కారణంగ సమస్యలు అలాగే ఉన్నాయని వారుతెలిపారు, సిపియం గ ఇళ్ల స్థలాలు వ్యవసాయ భూములు, ఇంటి పట్టాలు, ఎన్ఓసి సర్టిఫికెట్లు, మున్సిపాలిటీ అభివృద్ధి,నియోజకవర్గ అభివృద్ధి,బ్రహ్మ సాగర్ పిల్ల కాలువలు, త్రాగునీరు,డ్రైనేజి,పేదల కాలనీలో మౌలిక సదుపాయాలు ప్రజల సమస్యల మీద నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్నామని రాబోవు రోజుల్లో ఈ పోరాటాలను మరింత విస్తృతం చేయడానికి పార్టీ కార్యకర్తలను సైదాంతి కంగ సన్నద్ధం చేయడం కోసమే శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని వారు తెలిపారు, రెండు రోజులపాటుజరిగే ఈ క్లాసులకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ప్రభాకర్ రెడ్డి వి, వెంకటేశ్వర్లు రాష్ట్ర కమిటీ సభ్యులు,దడాల సుబ్బారావు జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ హాజరుకానున్నారని ఈ రెండు రోజుల క్లాసులకు పార్టీ సభ్యులందరూ హాజరై బద్వేల్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనం నందు రాజకీయశిక్షణా తరగతులను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు, ఈ సమావేశంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు %ష%. సుబ్బరాయుడు పార్టీ సభ్యులు వెంకటేశ్వర్లు,రామయ్య పాల్గొన్నారు,

# ప్రముఖ పర్యాటక కేంద్రం,

డిజె మొబైల్స్ అండ్ ఎలక్ట్రానిక్స్ వారి దసరా దీపావళి ప్రత్యేక బంపర్ ఆఫర్స్

**అరకులోయ (ఉదయం న్యూస్):**




– ప్రముఖ పర్యాటక కేంద్రం, ఆంధ్ర ఉటి అరకు లోయ ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్డు వద్ద గల డీజే మొబైల్స్ మరియు ఎలక్ట్రానిక్స్ దసరా, దీపావళి సందర్భంగా మంచి ఆఫర్లు అందిస్తుంది. స్మార్ట్ ఫోన్ ఏదైనా కొన్న ఆకర్షణీయమైన ఆరు బహుమతులు అందిస్తున్నారు. ఫ్రిజ్ కొనుగోలు పై రైస్ కుక్కర్, ఫ్రిజ్ స్టాండ్ వంటి అదనపు గిఫ్ట్ లు, వాషింగ్ మెషీన్ కొనుగోలు పై మిక్సీతో పాటు అదనపు గిఫ్ట్ అందిస్తున్నారు. 32 ఇంచ్ %ఊఎ% కొనుగోలు పై4.1 హోమ్ థియేటర్, %ఊఎ% వాల్ స్టాండ్ బహుమతి అందుకోవచ్చు. 43 ఇంచ్ %ఊఎ% కొనుగోలు పై 120 వాట్స్ సౌండ్ బార్, సీలింగ్ ఫ్యాన్, %ఊఎ% స్టాండ్ వంటి గిఫ్టులు అందిస్తున్నారు. 65 ఇంచ్ %ఊఎ% కొనుగోలు పై టవర్ ఫ్యాన్, 120 వాట్స్ సౌండ్ బార్, అదనపు గిఫ్ట్,ఇన్వర్టర్ కొనుగోలు పై స్టాండ్ ఫ్రీగా అందిస్తున్నారు. స్పెషల్ ఆఫర్లలో భాగంగా ప్రత్యేకమైన ధరలు... స్మార్ట్ ఫోన్ %– ?4990/ స్మార్ట్ %ఊఎ% 32 ఇంచ్?7,990/– 43 ఇంచ్ %ఊఎ – ?13,990/– సౌండ్ బార్ %– 4,999/– మొబైల్స్, %ఊఎ%, ఫ్రిజ్, వాషింగ్ మెషీన్లపై మెగా ఎక్స్చేంజ్ మేళా..– 0% బజాజ్ ఫైనాన్స్ సౌంకర్యం కల్పిస్తున్నారు అరకులోయ పరిసర ప్రాంతాల్లో ప్రజలు ఈ అద్భుతమైన ఆఫర్లలో అదిరిపోయే గిఫ్టులు మరియు డిస్కౌంట్లు అందిస్తున్నారు– మరిన్ని వివరాలకు 83741 49921,8639788699

# బైక్ కార్ వాషింగ్ షాప్ రామ్ ప్రారంభోత్సవం..




**(అరకులో ఉదయం న్యూస్)**

అరకులోయ మండలం చినలబుడు పంచాయతీ చినలబుడు గ్రామంలో షాలిని బైక్ కార్ వాషింగ్ షాపును టిడిపి అరకు ఇంచార్జ్, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర శుక్రవారం ప్రారంభించారు.తెలుగుదేశం పార్టీ యువ నాయకులు కిల్లో శ్యామ్, సోదరుడు కిల్లో శామ్యూల్ బైక్ వాషింగ్ షాపు ద్వారా వ్యాపార రంగంలోకి అడుగు పెట్టిన సందర్భంగా ఆయనకు దొన్ను దొర శుభాకాంక్షలు తెలియజేశారు. ఏ వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం సి. చైర్మన్ బోరి బోరి లక్ష్మి, డుంబ్రిగూడ మండల అధ్యక్షుడు కిల్లో ఆనందరావు, టిడిపి యువ నాయకుడు కిలో శ్యామ్, చినలబుడు అధ్యక్షుడు పాంగి భగత్ రామ్, టిడిపి సీనియర్ నాయకుడు గొల్లోరి రాజు, మాజీ ఎంపిటిసి దయా పీసా కమిటీ ఉపాధ్యక్షుడు మధు, అనంతగిరి మండలం క్లస్టర్ ఇంచార్జి పాంగి బాబి, బొండం పంచాయతీ ఉపాధ్యక్షుడు సుంకరి జంపన్న, చినలబుడు పంచాయతీ టిడిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.




**26/09/2025 ఈరోజు ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్, కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ గారు విజయవాడలో ఉత్సవ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ వేడుకలో త్రిపుర గవర్నర్ %చీ%. ఇంద్రసేన రెడ్డి గారు, రాష్ట్ర ఆరోగ్య శాఖ మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి వై. సత్యకుమార్ యాదవ్ గారు, వివిధ నియోజకవర్గాల శాసనసభ్యులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.**

# జగన్ మోహన్ రెడ్డిపై బాలకృష్ణ వ్యాఖ్యలు తగదు

**వైయస్సార్సీపి జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నాగేష్ యాదవ్.**

**తుగ్గలి: ఉదయం న్యూస్:**



హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అసెంబ్లీలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ని సైకో అని అసెంబ్లీ సాక్షిగా దుర్భాషలాడటం సమాజానికి సిగ్గుచేటు అని వైయస్సార్సీపి జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నాగేష్ యాదవ్ అన్నారు.శుక్రవారం ఆయన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ పార్టీలపై విద్వేషాలు ఉన్నంత మాత్రాన తన స్థాయి మరిచి ఎమ్మెల్యే బాలకృష్ణ హుందాగా వ్యవహరించకుండా ఇలా చౌకబారు వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. శాసనసభ సమావేశంలో ప్రతి ఒక్కరూ హుందాగా వ్యవహరించాలి కానీ సభలో లేని వ్యక్తి గురించి ఇలా మాట్లాడటం తగదన్నారు. ఇప్పటికైనా నందమూరి బాలకృష్ణ తన తప్పు తెలుసుకొని తన వ్యాఖ్యలు వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నాగేష్ యాదవ్ డిమాండ్ చేశారు. అదేవిధంగా సమాజం తలదించుకునే విధంగా మాట్లాడిన భాషను కూడా శాసనసభలో స్పీకర్ రికార్డుల నుండి తొలగించాలని, రాజకీయాలలో విమర్శలు అనేవి హుందాగా ఉండాలి కానీ ఇలా అసభ్యకరంగా ఉండకూడదని బాలకృష్ణ పై ఆయన మండిపడ్డారు.

# శ్రీ వన విహారినీదేవి అలంకారంతో భక్తులకు దర్శనమిస్తున్న అమ్మవారు

**బ్రహ్మంగారిమఠం. ఉదయం ప్రతినిధి**





ప్రముఖ పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారిమఠంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానము నందు,దేవస్థానం అధ్యక్షులు అయ్యపు వెంకట సురేష్ బాబు,కార్యదర్శి సుంకు సురేష్ బాబు,కోశాధికారి దుగ్గిశెట్టి వెంకటేశ్వర్లు,యువజన సంఘం అధ్యక్షులు యాదాళ్ళ వెంకటసుబ్బయ్య,మహిళా మండలి అధ్యక్షురాలు పబ్బతి లక్ష్మీదేవి ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో దసరా మహోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు.శ్రీదేవి శరన్నవరాత్రుల్లో భాగంగా శుక్రవారం శ్రీ వన విహారిణి దేవి అలంకారంతో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తున్నారు.ఈరోజు అమ్మవారి ఉభయ దాతలు శ్రీమతి క్రీ.శే.సుంకు రాజేశ్వరమ్మ జ్ఞాపకార్థం సుంకు సుబ్బారావు(ప్రొద్దుటూరు), సుంకు సుబ్బారావు(డీలర్)వీరి ధర్మపత్ని శ్రీమతి కుమారి,సుంకు సురేష్ బాబు వీరి ధర్మపత్ని శ్రీమతి వరలక్ష్మి,సుంకు సుబ్బరాయుడు శ్రీమతి ఉమాదేవి.కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు బన్నూరు కృష్ణమూర్తి,ముచ్చర్ల శేషయ్య, పబ్బతి నాగేశ్వరరావు,సుంకు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ విలువలు లేని నేతలు !

రాజకీయమంటే పదవులు కావాలి. పదవి, హోదా ఉంటేనే ప్రజల గురించి మాట్లాడుతారు. ఎపిలో వైకాపానేత జగన్‌కు ఇది బాగా సరిపోతుంది. విపక్షనేత హోదా ఇస్తే తప్ప అసెంబ్లీకి రానని మొండికేశారు. చివరకు హైకోర్టు గడప తొక్కారు. ఐదేళ్లు సిఎంగా పనిచేసిన వ్యక్తికి నిబంధనలు తెలియకపోవడం, అసెంబ్లీకి రాకపోవడం సిగ్గుచేటు. తనకు విపక్ష పదవి కావాలని దేబురిస్తున్నారు. బయట ఉండి విమర్శలు చేస్తున్నారు. నిజానికి రాజకీయాల్లో రోజురోజుకూ విలువలు పడిపోతున్నాయి. సిద్ధాంతాలు పక్కకు పోయాయి. ఎదుటి పార్టీని ఎలా దిబ్బతీయాలా అన్నదే ఇప్పుడు అన్నిపార్టీల ప్రథమ లక్ష్యంగా మారింది. అధికారంలో ఉంటే అక్రమాలకు పాల్పడడం, ఆస్తులు సంపాదించుకోవడం, ఓడితే ఎదుటి పార్టీని విమర్శించడం అలవాటు చేసుకున్నారు. బిఆర్‌ఎస్, వైకాపాలు ఇదే కోవలో ఉన్నాయి. తమ పాలనలో జరిగిన అవినీతి వ్యవహారాలపై మాత్రం మాట్లాడడంలేదు. ఇకపోతే కొందరు నేతలు అధికారం ఉన్న పార్టీలో ఉండడం అలవాటు చేసుకున్నారు. ఎక్కడ అధికారం ఉంటే అక్కడ చేరిపోతున్నారు. విపక్ష పార్టీలు కూడా సమర్థంగా పనిచేయడం లేదు. అధికార పార్టీని విమర్శించడం, ఐదేళ్ల తరవాత అదృష్టం ఉంటే మళ్లీ మనదే అధికారం అన్న ధోరణిలో రాజకీయాలు నెరపుతున్నాయి. ప్రజల సమస్యలను గాలికి వదిలేసి.. పరస్పర విమర్శలతో పబ్బం గడుపుకునే పరిస్థితిలో రాజకీయ పార్టీలు ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లో ఇప్పుడు అదే పరిస్థితి ఉంది. అనేక విషయాల్లో జగన్ అధికార టిడిపిపై విమర్శలు చేస్తే సరిపోతుందని ఎదురుదాడికి దిగుతున్నారు. తన హయాంలో జరగిన పాపాలపై జగన్ ఏనాడూ విచారణ కోరుకోవడం లేదు. అందుకే రాజకీయాల్లో విలువలు లేవనడానికి ఇంతకన్నా నిదర్శనం అక్కర్లేదు. ఇకపోతే తెలంగాణలో పదేళ్ల పాటు రాష్ట్రాన్ని పాలించి, భ్రష్టు పట్టించిన బిఆర్‌ఎస్, ఎపిలో ఐదేళ్ల పాటు రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో దివాళా తీయించిన జగన్ ఇప్పుడు ఒకే తరహా రాజకీయాలు చేస్తున్నారు. ఈ రెండు పార్టీల నేతలు తమ తప్పులను, అప్పులను కప్పి పుచ్చుకోవడానికి ఇప్పుడున్న ప్రభుత్వాలపై విరుచుకు పడుతున్నారు. ప్రాంతీయ పార్టీలు, సిద్ధాంత భావజాలాన్ని కలిగి ఉండడం లేదు. తమ రాజకీయ అవసరాన్ని ప్రజల అవసరంగా చిత్రీకరించి కొందరు పార్టీలు మారుతున్నారు. దీనికి ఎవరూ మినహా యింపు కాదు. అందుకే పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలన్న డిమాండ్ పెరుగుతోంది. సుప్రీం తీర్పు ఇచ్చి సూచనలు చేశాక, తామంతా బిఆర్‌ఎస్‌లోనే ఉన్నామని పార్టీమారిన పదిమంది ఎమ్మెల్యేలు బుకాయిస్తున్నారు. ఎంతటి నేతలైనా అధికారపార్టీలో చేరడానికి వెరవడం లేదు. రాజకీయనిబద్ధత పక్కకుపెడుతున్నారు. అధికారపార్టీ అయితే తమ పబ్బం గడుపుకోవచ్చు. అందులో చేరడానికి సవాలక్ష కారణాలు చూపాల్సిన అసవరం లేదు. రాజకీయాల్లో విలువలు లేవని, వ్యక్తులకు పార్టీల పట్ల విశ్వాసం కన్నా పదవులపైనే మోహం ఉందనడానికి తాజా రాజకీయాలే ఉదాహరణ. ఇలా ఇప్పుడు ఇరు తెలుగు రాష్ట్రాల్లో రాజకీయాలు ఆసక్తికరంగా ఉన్నాయి.

# సూపర్ జి.ఎస్.టి.2.0 తగ్గింపు ప్రయోజనాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లండి.

కమిషనర్ ఎన్.మౌర్య



కేంద్ర ప్రభుత్వం తగ్గించిన సూపర్ జి.ఎస్.టి 2.0 వలన కలిగే ప్రయోజనాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం తగ్గించిన జి.ఎస్.టి. 2.0తో ప్రజలకు కలిగే ప్రయోజనాలపై నిర్వహించాల్సిన అవగాహన కార్యక్రమాలపై శుక్రవారం నగరపాలక సంస్థ అధికారులు, సచివాలయ కార్యదర్శులతో కమిషనర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జి.ఎస్.టి.ని గణనీయంగా తగ్గించిందని తెలిపారు. ముఖ్యంగా 12 నుండి 5 శాతం వరకు తగ్గించడం జరిగిందని, కొన్నింటి పైన 28 నుండి 18 శాతం వరకు జి.ఎస్.టి. తగ్గించడం జరిగిందని తెలిపారు. తద్వారా ప్రజలకు పెద్ద ఎత్తున లబ్ది చేకూరుతున్నాదనే విషయాలను తెలియజేయాలని తెలిపారు. ఏ ఏ వస్తువుల పైన ఏ మేరకు తగ్గాయనే విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. నేటి నుండి అక్టోబర్ 19 వ తేదీ వరకు నాలుగు వారాల పాటు ఈ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. జి.ఎస్.టీ.2.0. తగ్గింపు పై ప్రతి గడపకు చేరేలా అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. సూపర్ జి.ఎస్.టి.2.0 వల్ల కలిగే ప్రయోజనాలపై వివిధ రకాల అంశాలతో ప్రజలకు చేరే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు.

ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతుమాధవ్, రవి, డీసీపీ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్‌టీ అధికారిపై సస్పెన్షన్ వేటు



**ఏపీ:** ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ రాజధాని అమరావతిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన తిరుపతి జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్‌ను ప్రభుత్వం సస్పెండ్ చేసింది. కొన్ని రోజుల క్రితం ఆయన ఏపీ రాజధాని అమరావతి మునిగిపోయిం దంటూ తన ఫేస్‌బుక్ ఖాతాలో పోస్ట్ చేశారు. అది వైరల్ కావడంతో ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. దీనిపై ఆయనను వివరణ ఇవ్వాల్సిందిగా నోటీసు జారీ చేసింది. అయితే బోస్ ఇచ్చిన వివరణ సంతృప్తికరంగా లేకపోవడంతో ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసింది. బోస్ ఇచ్చిన సమాధానం సంతృప్తికర ంగా లేకపోవడతో.. తాజాగా బోస్‌ని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది ప్రభుత్వం. అసలేం జరిగిందంటే..

జీఎస్‌టీ అసిస్టెంట్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న సుభాష్ చంద్రబోస్ ఆగస్టు 19న తన ఫేస్‌బుక్‌లో రాజధాని అమరావతి మునిగిపోయిందంటూ ఒక పోస్ట్ చేశారు. పైగా అమరావతినే ఒక రిజర్వాయర్‌గా కడితే సరిపోతుంది కదా.. ఒక్క వర్షం.. అమరావతి జలమయం అంటూ వ్యంగ్యంగా పోస్టులు చేశారు. ఇవి కాస్త సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవ్వడమే కాక తీవ్ర స్థాయిలో విమర్శలు కూడా వచ్చాయి. దీంతో రంగంలోకి దిగిన సర్కార్.. దీనిపై వివరణ కోరుతూ.. ఆగస్టు 21న బోస్‌కు మెమో జారీ చేసింది.

ప్రభుత్వం జారీ చేసిన నోటీసుపై స్పందిస్తూ.. ఈనెల అనగా సెప్టెంబర్ 3న బోస్ గవర్నమెంట్‌కి వివరణ ఇచ్చారు. 'నా ఫేస్‌బుక్ అకౌంట్ అనేది నా పర్సనల్. దానిలో నేను ప్రభుత్వ ఉద్యోగిని అని ఎక్కడా చెప్పలేదు. అసలు ఆ ఎఫ్‌బీ అకౌంట్ నాది కాదని కూడా చెప్పవచ్చు. కానీ నేను అలా చెప్పను. నేను ప్రభుత్వం మీద ఒక్క కామెంట్ కూడా చేయలేదు.. అలానే సర్కార్ విధానాలను తప్పుపట్టలేదు. పక్క రాష్ట్రాల రాజధానులైన హైదరాబాద్, చెన్నై వంటి నగరాలు కూడా వర్షాలకు తరచుగా మునిగిపోతుంటాయి. అలానే ఏపీ రాజధాని అమరావతి కూడా మునిగి పోయిందనే ఉద్దేశంతో నేను ఆ పోస్ట్ చేశాను' అని తెలిపారు. అలానే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సైతం విమర్శలను స్వాగతిస్తారని చెప్పుకొచ్చారు. పైగా సుప్రీం కోర్టు కూడా విమర్శల వల్లే ప్రజాస్వామ్యం బలపడుతుందని చెప్పుకొచ్చింది అంటూ ప్రభుత్వానికి తన వివరణ సమర్పించారు బోస్. అయితే ఆయన వివరణను సర్కార్ తిరస్కరించింది. 'గవర్నమెంట్ ఎంప్లాయి సోషల్ మీడియాలో చేసే పోస్టులు, వ్యాఖ్యలను వారి వ్యక్తిగతమైనవిగా పరిగణించలేము. ఎందుకంటే ప్రజలంతా వాటిని చూస్తారు. ఉన్నత స్థాయిలో ఉన్న అధికారిగా ఆయన చేసిన పోస్ట్, వ్యాఖ్యలు ప్రజలను ప్రభావితం చేస్తాయి' అని ప్రభుత్వం తెలిపింది. ఆయన ఇచ్చిన వివరణ సంతృప్తికరంగా లేదంటూ.. ప్రభుత్వం బోస్ ఇచ్చిన వివరణను తోసి పుచ్చింది. సర్వీసు రూల్స్‌ని అతిక్రమించారే కారణంతో ఆయనను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించింది. ఈమేరకు జీఎస్టీ చీఫ్ కమిషనర్ అహ్మద్ బాబు మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు. బోస్‌ని విధుల నుంచి సస్పెండ్ చేశామని.. తదుపరి విచారణ కొనసాగుతుందని పేర్కొన్నారు.



## పింఛన్‌దారులకు అలర్ట్..

**ఆంధ్రప్రదేశ్:** అక్టోబర్ నెల పింఛన్లకు సంబంధించి పింఛన్‌దారులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్ల పథకం కింద దివ్యాంగులు, వృద్ధులు. వితంతువులకు ఏపీ ప్రభుత్వం ప్రతి నెలా పింఛన్లు అందిస్తున్న సంగతి తెలిసిందే. అయితే దివ్యాంగ పింఛన్లలో అనర్హులు ఎక్కువమంది ఉన్నారనే అనుమానంతో ప్రభుత్వం ఇటీవల వైకల్య నిర్ధరణ పరీక్షలు నిర్వహించింది. రాష్ట్రవ్యాప్తంగా సదరం ప్రత్యేక శిబిరాలు నిర్వహించిన ఏపీ ప్రభుత్వం.. దివ్యాంగుల వైకల్య శాతాన్ని పరిశీలించింది. వైద్యులు ఇచ్చిన నివేదికల ఆధారంగా దివ్యాంగ పింఛన్లలోని కొంతమంది లబ్ధిదారులకు నోటీసులు జారీ చేసింది ఏపీ ప్రభుత్వం. వైకల్య శాతం 40 కంటే తక్కువగా ఉన్నట్లు తేలిన వారికి నోటీసులు అందించారు. దీంతో దివ్యాంగ పింఛన్లు పొందేవారిలో ఆందోళన వ్యక్తమైంది. వైకల్యం ఉన్నప్పటికీ తక్కువ శాతం చూపుతున్నారంటూ ఆందోళనలు వ్యక్తమయ్యాయి.

ఈ నేపథ్యంలో ఇలాంటి వారికి అప్పీలు చేసుకునేందుకు అవకాశం కల్పించిన ఏపీ ప్రభుత్వం.. నోటీసులు అందుకున్నవారిలో 90 శాతానికి పైగా అప్పీలు చేసుకోవటంతో నోటీసులు అందించిన వారందరికీ కూడా సెప్టెంబర్ నెలలో పింఛన్లు అందించాలని నిర్ణయించింది. ఆ మేరకు నోటీసులు అందుకున్న లబ్ధిదారులకు కూడా సెప్టెంబర్ నెలలో పింఛన్లు అందించారు. ఇక దివ్యాంగ పింఛన్ల జాబితాలో ఉంటూ నోటీసులు అందుకున్న వారిలో ఎవరైనా వృద్ధులు, వితంతువుల కేటగిరీలోకి వచ్చే వారుంటే.. అలాంటి వారిని ఆయా పింఛన్ల రకంలోకి మార్చి పింఛన్ల ఇవ్వాలని కూడా నిర్ణయించారు. అలాంటి వారికి కూడా నోటీసులు ఇచ్చారు. అయితే నోటీసులతో సంబంధం లేకుండా సెప్టెంబర్ నెలలో అందరికీ పింఛన్లు అందగా.. ఇప్పుడు అక్టోబర్ నెల రావటంతో నోటీసులు అందుకున్న వారిలో ఆసక్తి మొదలైంది.

ఈ క్రమంలోనే ఏపీలో పింఛన్లపై కీలక అప్ డేట్ వచ్చింది. పింఛన్ వెరిఫికేషన్‌లో భాగంగా గత నెలలో పింఛన్ రద్దు లేదా పింఛన్ రకం మార్పు లేదా పింఛను కొనసాగింపు నోటీసులు అందుకున్న వారికి తదుపరి సదరం అసెస్‌మెంట్ అయ్యేంతవరకు పింఛన్ కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. నోటీసులు అందుకున్నవారు అప్పీలు చేసుకోగా.. అలాంటి వారికి రీఅసెస్మెంట్ కోసం ప్రభుత్వం ఇంకా తేదీలు ఖరారు చేయలేదు. మరోవైపు అక్టోబర్ నెల సమీపిస్తోంది. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ నెలలో ఎవరైతే పింఛన్లు అందుకున్నారో వారందరికీ యథావిధిగా అక్టోబర్ నెల పింఛన్లు కూడా అందుతాయని తెలుస్తోంది. అయితే దీనిపై అధికారికంగా ప్రకటన రావాల్సి ఉంది.

## రూ.10వేల నుంచి రూ.50వేలు ఇస్తారు..



**ఆంధ్రప్రదేశ్:** ప్రభుత్వం వీధి వ్యాపారుల అభివృద్ధికి ప్రత్యేకంగా లోక్ కల్యాణ్ మేళాను నిర్వహిస్తోంది. ఏలూరు జిల్లాలో ఈ నెల 24 నుంచి ప్రత్యేక మేళాలు జరుగుతున్నాయి. ఈ మేళా ద్వారా వీధి వ్యాపారులకు వివిధ పథకాలతో అనుసంధానం చేసి, గుర్తింపు, ఆరోగ్య కార్డులు అందజేస్తారు. అంతేకాకుండా, డిజిటల్ చెల్లింపులపై అవగాహన కల్పిస్తారు. అర్హులైన వారికి రూ.10 వేల నుంచి రూ.50 వేల వరకు రుణాలు 7 శాతం వడ్డీతో ఇస్తారు. సక్రమంగా వాయిదాలు చెల్లిస్తే వడ్డీ రాయితీ కూడా లభిస్తుంది. అయితే వీరి కోసం లోక్ కల్యాణ్ మేళాను తీసుకొచ్చారు. ఏలూరు జిల్లాలో ఈ నెల 24 నుంచి ప్రత్యేక మేళాలు నిర్వహిస్తున్నారు. వీధి వ్యాపారులను వివిధ పథకాలతో కలుపుతారు.. ఈ మేళాతో ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెబుతున్నారు. ఏలూరు జిల్లాలో ఉన్న 10,751 మంది వీధి వ్యాపారులకు దీని ద్వారా ప్రయోజనం చేకూరుతుంది.

వీధి వ్యాపారాలకు మేళాలో వారి అర్హత ప్రకారం 8 పథకాలను అనుసంధానం చేస్తారు. వారికి గుర్తింపు, ఆరోగ్య కార్డులు ఇస్తారు. ఏలూరు జిల్లాలో 2,127 మంది వీధి వ్యాపారులు డిజిటల్ చెల్లింపులు చేయడం లేదు.. వారికి డిజిటల్ చెల్లింపులపై అవగాహన కల్పిస్తారు. గతంలో నిర్వహించిన సామాజిక ఆర్థిక సర్వేలో రుణాలు తీసుకోవడానికి అర్హులైన వారిని గుర్తించారు. ఈసారి రుణ పరిమితిని పెంచారు.. రూ.10 వేల నుంచి రూ.50 వేల వరకు రుణం ఇస్తారు. 7 శాతం వడ్డీతో ఈ రుణాలు ఇస్తారు. గతంలో జిల్లాలో 6,748 మందిని రుణాలకు అర్హులుగా గుర్తించారు. వారికి 7 శాతం వడ్డీతో రుణాలు ఇస్తారు. ఇంతకు ముందు రూ.10 వేలు ఉన్న రుణం ఇప్పుడు రూ.15 వేలకు పెరిగింది. గతంలో రూ.10 వేలు తీసుకొని చెల్లించిన వారికి ఇప్పుడు రూ.25 వేలు ఇస్తారు. అలాగే రూ.20 వేలు తీసుకొని బాకీ తీర్చిన వారికి రూ.50 వేలు ఇస్తారు. జిల్లాలోని వీధి విక్రయదారులు, హోటళ్ల నిర్వాహకులకు మెలకువలు నేర్పించేందుకు మేళాలు జరగనున్నాయి. ఈ మేళాలు నూజివీడులో ఇవాళ నిర్వహించారు.

మొత్తం 988 మందికి శిక్షణ ఇస్తారు. ఇందులో ఏలూరులో 430, జంగారెడ్డిగూడెంలో 351, నూజివీడులో 207 మంది ఉన్నారు. వీధి వ్యాపారులు హోటల్స్‌లో తయారుచేసే ఆహార పదార్థాలు రుచికరంగా, శుభ్రంగా ఉండేలా చూస్తారు.. ఈ మేళాలో శిక్షణ ఇస్తారు. మెప్మా పీడీ పి.మాధవి ఈ విషయాన్ని తెలిపారు. ఈ మేళాను 27న చింతలపూడిలో, ఈ నెల 29న ఏలూరు, జంగారెడ్డిగూడెం పట్టణాల్లో నిర్వహిస్తారు.'ఒకవేళ సక్రమంగా వాయిదాలు చెల్లిస్తే వడ్డీగా చెల్లించిన నగదును రాయితీ రూపంలో తిరిగి పొందే అవకాశం' ఉంది అంటున్నారు. వీధి వ్యాపారుల్లో ఎవరైతే లోన్ తీసుకున్న డబ్బులు సక్రమంగా తిరిగి చెల్లిస్తారో వాళ్లకు అత్యవసరంగా డబ్బులు కావాల్సి వస్తే అనుసంధానమైన రూపే క్రెడిట్ కార్డులు ఇస్తారు. వీధి వ్యాపారులు డబ్బుల కోసం ఇబ్బంది పడాల్సిన అవసరం ఉండదు అంటున్నారు అధికారులు.

## కోర్సుల్లో చేరితే విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు..

**విశాఖపట్నం:** పర్యాటకంగా అభివృద్ధి చెందుతుండటంతో హోటల్స్ సంఖ్య పెరుగుతోంది. ఈ నేపథ్యంలో ఫుడ్‌క్రాఫ్ట్ ఇన్‌స్టిట్యూట్ తక్కువ ఫీజులతో విదేశీ వంటకాల శిక్షణ ఇస్తోంది. ఏడాదిన్నర కోర్సులో శిక్షణ, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారు. రక్షణ రంగ ఉద్యోగులకు అసిస్టెంట్ క్యాటరింగ్ మేనేజర్ కోర్సు కూడా ఉంది. డిగ్రీలు చదివిన నిరుద్యోగులకు ఇది మంచి అవకాశం. శిక్షణ పొందిన వారికి దేశ, విదేశాల్లో ఉద్యోగాలు లభిస్తున్నాయి.



ఈ క్రమంలో హోటల్స్, ఆతిథ్య రంగంలో ఉద్యోగాలు వస్తున్నాయి. అయితే ప్రైవేటు హోటల్ మేనేజ్‌మెంట్ సంస్థలు మాత్రమే కాదు.. ప్రభుత్వ రంగంలో ఫుడ్‌క్రాఫ్ట్ ఇన్‌స్టిట్యూట్ తక్కువ ఫీజులతో శిక్షణ ఇస్తోంది.. ఇక్కడ విదేశీ వంటలు కూడా నేర్పించి అక్కడ ఉద్యోగ అవకాశాలు పొందేలా చేస్తారు. విశాఖపట్నంలో ఈ ఫుడ్‌క్రాఫ్ట్ ఇన్‌స్టిట్యూట్ జూపార్కు దగ్గర ఉంది.

ఈ ఫుడ్‌క్రాఫ్ట్ ఇన్‌స్టిట్యూట్‌లో.. సర్టిఫికెట్ కోర్సు ఇన్ అడ్వాన్స్‌డ్ ట్రేడ్ ఇన్ కలినరీ ఆర్ట్స్ (ఏడాదిన్నర) అందుబాటులో ఉంది. ఈ కోర్సులో చేరేవారికి ఆరు నెలల పాటూ ఇండస్ట్రియల్ శిక్షణ అందిస్తారు.. కోర్సు ఫీజు రూ.30వేలు. ఈ ఇన్‌స్టిట్యూట్‌లో మొత్తం 80 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఇక్కడ శిక్షణలో సౌత్, నార్త్ ఇండియన్‌తో పాటుగా చైనీస్ వంటలు నేర్పిస్తారు. అలాగే ఏషియన్, అమెరికన్, యూరోపియన్ వంటలు కూడా ట్రైనింగ్ ఇస్తారు. ఈ ఇన్‌స్టిట్యూట్‌లో కోర్సు పూర్తి చేసినవారికి చెఫ్, అసిస్టెంట్ చెఫ్‌తో పాటుగా చీఫ్ కుక్, కుక్ లాంటి కేటగిరీలలో ఉద్యోగ అవకాశాలు ఉంటాయి. అది కూడా దేశ, విదేశాల్లోని స్టార్ హోటళ్లలో ఉద్యోగాలు చేయొచ్చు. ఈ ఫుడ్‌క్రాఫ్ట్ ఇన్‌స్టిట్యూట్‌లో అసిస్టెంట్ క్యాటరింగ్ మేనేజర్ కోర్సు కూడా అందుబాటులో ఉంది. ఈ కోర్సులో చేరడానికి ఆరునెలల్లో పదవీ విరమణ చేసే రక్షణ రంగ ఉద్యోగులు అర్హులు. ఈ కోర్సు పూర్తి చేస్తే హోటళ్లలో కుక్‌గా ఉద్యోగంలో చేరొచ్చు. అంతేకాదు సొంతంగా హోటల్స్‌తో పాటుగా క్యాటరింగ్, కర్రీ పాయింట్‌లు ఏర్పాటు చేసుకునే అవకాశం ఉంటుంది. అలాగే టెక్నిక్స్ ఇన్ కుకింగ్ ఐదు నెలల కోర్సు కూడా అందుబాటులో ఉంది. ఈ కోర్సులో చేరితే వెజ్, నాన్‌వెజ్, వంటల్లో మెళుకువలు నేర్పిస్తారు.. విద్యార్హత, వయసుతో సంబంధం లేదు ఎవరైనా నేర్చుకోవచ్చు. ఫుడ్‌క్రాఫ్ట్ ఇన్‌స్టిట్యూట్‌లో కోర్సు చాలామందికి మంచి అవకాశం అని చెప్పాలి.

కొందరు డిగ్రీలు, పీజీలు చదివినా ఉద్యోగాలు రాలేదు.. అయితే చాలామంది ఈ కోర్సుల్లో చేరి శిక్షణ తర్వాత ఉద్యోగాలు సంపాదిం చారు. కొందరు విశాఖపట్నం, హైదరాబాద్ సహా పలు నగరాల్లోని హోటల్స్‌లో ఉద్యోగాలు చేస్తున్నారు. అంతేకాదు వీరికి మంచి, మంచి ఉద్యోగ ఆఫర్లు వస్తున్నాయట. విశాఖపట్నంలో కూడా ఉద్యోగ అవకాశాలు పెరుగుతున్నాయి.. నగరంలో హోటల్ మేనేజ్‌మెంట్‌కు ప్రాధాన్యం పెరుగుతోందని చెబుతున్నారు. అలాగే విశాఖపట్నానికి విదేశీయులు వస్తుండటంతో వీరికి హోటల్స్ నుంచి మంచి డిమాండ్ ఉంది. మొత్తం మీద యువతకు, నిరుద్యోగులకు ఆతిథ్య, హోటల్స్ రంగంలో ఉద్యోగ అవకాశాలు దక్కుతున్నాయి.

## ఆలయంలో ఉద్యోగిని చితకబాదిన భక్తులు..

**ఏలూరు:** జిల్లా ద్వారకా తిరుమలలో ఓ ఆలయ ఉద్యోగి భక్తురాలితో అసభ్యంగా ప్రవర్తించి ఉద్యోగం కోల్పోయాడు. విశాఖపట్నంకు చెందిన ఓ మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించడంతో ఆమె ప్రతిఘటించి, కుటుంబ సభ్యులతో కలిసి అతడిని కొట్టారు. ఫిర్యాదు మేరకు విచారణ జరిపిన అధికారులు, ఉద్యోగి తప్పు చేసినట్లు నిర్ధారించి అతడిని తొలగించారు. ఇదిలా ఉండగా అనకాపల్లికి చెందిన కొండలరావు అద్దాల మండపం నిర్మాణం కోసం రూ.కోటి విరాళం అందజేశారు. ఓ ఉద్యోగి ఆలయానికి వచ్చిన భక్తురాలితో అసభ్యకరంగా ప్రవర్తించి దెబ్బలు తిన్నాడు, ఉద్యోగం పోగొట్టుకున్నాడు. ఏలూరు జిల్లా ద్వారకా తిరుమలలో ఈ ఘటన జరిగింది. విశాఖపట్నంకు చెందిన ఓ కుటుంబం సోమవారం సాయంత్రం చిన వెంకన్న దర్శనం కోసం ద్వారకాతిరుమల వచ్చారు. వారు టీటీడీ సదనంలో గది అద్దెకు తీసుకున్నారు. సత్రంలో గుమస్తాగా పనిచేస్తున్న నారాయణ అనే ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి వారితో పరిచయం పెంచుకున్నాడు.

ఆ కుటుంబంలోని ఓ మహిళకు జ్వరం రావడంతో, మరుసటి రోజు విధులకు వచ్చిన ఉద్యోగి ఆమెను పలకరించాడు. "జ్వరం తగ్గిందా?" అంటూ ఆమె చేయి పట్టుకున్నాడు. దీంతో ఆగ్రహించిన ఆమె, ఉద్యోగిని కొట్టారు.. ఆ తరువాత ఆమె కుటుంబ సభ్యులు కూడా అతడిని చితకబాదారు. వెంటనే ఆలయ అధికారులకు ఫిర్యాదు చేశారు. విచారణ జరిపిన అధికారులు, ఉద్యోగి చేయి పట్టుకున్నది నిజమేనని నిర్ధారించారు. ఈవో ఎన్‌వీఎస్ఎన్ మూర్తి వెంటనే స్పందించి, ఉద్యోగిని విధుల నుంచి తొలగించారు. అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవడంతో అక్కడ పరిస్థితి సద్దుమణిగింది. ఇటీవల ఆలయంలో గదులకు సంబంధించి అవకతవకలకు పాల్పడిన ఓ ఉద్యోగిని సస్పెండ్ చేయగా.. మరో ఉద్యోగిని ఉద్యోగం నుంచి తొలగించారు. తాజాగా మరో ఉద్యోగిని తొలగించడం చర్చనీయాంశమైంది.

**రూ.కోటి విరాళం ఇచ్చిన దాత**

ద్వారకాతిరుమల చినవెంకన్న దేవస్థానం కొండపై అద్దాల మండపం నిర్మాణం కోసం ఒక దాత ముందుకు వచ్చారు. అనకాపల్లికి చెందిన విశ్రాంత ఫారెస్ట్ రేంజ్ అధికారి బొండాడ కొండలరావు తన భార్య బొండాడ కుమారి జ్ఞాపకార్థం రూ.కోటి విరాళం ఇచ్చారు. ఈ మొత్తాన్ని ఆయన ఆలయ ఈవో ఎన్వీఎస్ఎన్ మూర్తికి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో దాతను సత్కరించారు.. స్వామివారి ప్రసాదాలను కూడా అందజేశారు. తిరుమలలో అద్దాల మండపాన్ని చూశానని.. అదే తరహాలో చిన వెంకన్న కొలువైన కొండపైన నిర్మించాలన్న సంకల్పంతో ముందుకొచ్చానని అద్దాల మండపం కట్టాలనే ఆలోచన వచ్చిందని కొండలరావు తెలిపారు. స్వామివారి సేవ కోసం దీనిని నిర్మిస్తున్నట్లు తెలిపారు. తన ఆలోచనను అంగీకరించిన దేవస్థానం అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## బ్రహ్మోత్సవాలకు వెళుతున్నారా..

**తిరుమల** శ్రీవారి బ్రహ్మోత్సవాలకు దేశ, విదేశాల నుంచి భక్తులు భారీగా తరలి వస్తారనే అంచనాలతో టీటీడీ భారీ ఏర్పాట్లు చేసింది. దర్శనం, వసతి, భద్రతకు సంబంధించి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోంది. అయితే భక్తుల భద్రత కోసం పోలీసులు కొన్ని సూచనల చేశారు. భక్తులు ఎవరైనా తప్పిపోయినా, ఏవైనా చోరీలు జరిగినా.. వెంటనే సమీపంలో విధుల్లో ఉన్న పోలీసులు, సమీపంలోని స్టేషన్, హెల్ప్‌డెస్క్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. తిరుపతిలో ఉండే హోమ్‌స్టేలు, హోటల్స్, లాడ్జీలు ఉండగా.. బోర్డులో ఉండే ధరలకే గదులు కేటాయిం చాలంటున్నారు పోలీసులు. భక్తులకు తాగునీరు, పార్కింగ్, వాష్‌రూమ్ వెసులు బాటు కల్పించాలంటున్నారు. ఒకవేళ ఎవరైనా అమర్యాదగా ప్రవర్తించినా, అధికంగా వసూలు చేసినా కమాండ్ కంట్రోల్ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. తిరుమలకు వెళ్లే జీపులు, ట్యాక్సీల్లో వెళ్లే ప్రయాణికుల నుంచి పెద్దకు రూ.110, పిల్లలకు రూ.60 ఛార్జీగా నిర్ణయించారు. ఒకవేళ ఎవరైనా అధికంగా వసూలు చేస్తే విధుల్లో ఉన్న పోలీసులు, ఆర్టీఏ సిబ్బందికి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఒకవేళ ఎవరైనా భక్తులు బైక్ రైడర్లు, రెంటల్ కార్లు కూడా అందుబాటులో ఉన్నాయి. తిరుపతిలో ఆటోవాలాలు అధిక ఛార్జీలు వసులు చేసినా, అమర్యాదగా ప్రవర్తించినా డయల్ 112, 80999 99977 నంబరుకు ఫిర్యాదు చేయొచ్చు. ట్రాఫిక్ పైనా సమాచారం ఇవ్వొచ్చు. ఇకవేళ ఎవరైనా భక్తులు మొబైల్ పోగొట్టుకుంటే వెంటనే 'సీఈఐఆర్.కామ్' పోర్టల్‌లో నమోదు చేయాలి. మొబైల్ హంట్ వాట్సప్ నంబర్‌కు హాయ్ అని టైప్ చేస్తే వచ్చే లింక్ ద్వారా వివరాలు నమోదు చేయగానే ఫిర్యాదు స్వీకరి స్తారు. దొంగతనాలు, చైన్ స్నాచింగ్‌పై కూడా భక్తులు ఫిర్యాదు చేయొ చ్చు..



## లేడీ నర్సుపై ట్రాన్స్‌జెండర్ల దాడి



**నెల్లూరు:** ఓ ఆరుగురు హిజ్రాలు.. మహిళా నర్సుపై దాడికి పాల్పడిన ఘటన నెల్లూరు జిల్లా కందుకూరులో వెలుగు చూసింది. కోవూరు రోడ్డులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి దసరా మామూలు కోసం వచ్చిన ఆరుగురు ట్రాన్స్‌జెండర్లు అక్కడున్న ఓ నర్సుపై దాడి చేశారు. డిమాండ్ చేసినంత మాత్రన డబ్బులు ఇవ్వలేనని నర్సు అన్నారు. అనంతరం ఇరు వర్గాల మధ్య వాగ్వాదం జరిగింది. నర్సును ఇష్టమొచ్చినట్లు హిజ్రాలు బూతులు తిట్టారు. అనంతరం జుట్టు పట్టుకొని బయటకు ఈడ్చుకెళ్లి కొట్టారు.బట్టలు చించేసి నర్సుపై దాడి చేశారు. బాధిత నర్సు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. నర్సుపై హిజ్రాల దాడికి సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్ వైరల్ అవుతోంది.

## రూ.1,430 కోట్లతో 352 వంతెనలు పునర్నిర్మాణం



**ఆంధ్రప్రదేశ్:** రాష్ట్రంలో శిథిలమైన వంతెనల పునర్నిర్మాణానికి ప్రభుత్వం రూ.1,430 కోట్లు కేటాయించేందుకు సిద్ధం అవుతోంది. అసెంబ్లీ వేదికగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఈ ప్రకటన చేశారు. శాసనసభలో ఆయన మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.1,032 కోట్లతో రోడ్లను బాగు చేసిందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో 352 బ్రిడ్జిల పునర్నిర్మాణానికి నిధులు కోరినట్లు ఆయన వెల్లడిం చారు. గతంలో అధికారంలో ఉన్న వైసీపీ పాలన 5 ఏళ్లలో ఏపీలో రోడ్లు, వంతెనల నిర్వహణ సరిగా లేదని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చాక చాలా రోడ్లను బాగు చేశామని చెప్పుకొచ్చారు. వర్షాలు తగ్గిన తర్వాత మిగిలిన పాడైన రోడ్లను బాగు చేస్తామని తెలిపారు. న్యూడెవలప్‌మెంట్ బ్యాంక్ ప్రాజెక్ట్‌లో రాష్ట్ర వాటా చెల్లించి ఉంటే, ఇప్పటికే చాలా రోడ్లు విస్తరించి ఉండేవన్నారు. దీనిలో భాగంగా ఏపీ వాటా కింద రాష్ట్రానికి రూ.1,920 కోట్లు చెల్లించాల్సి ఉందని తెలిపారు. ఆ మొత్తాన్ని సకాలంలో రాష్ట్రానికి చెల్లించే ఉంటే.. ఆంధ్రప్రదేశ్‌లో 2,528 కిలోమీటర్ల మేర రోడ్ల విస్తరణ జరిగేదని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం రహదారుల అభివృద్ధి పనుల కోసం బ్యాంకుల నుండి నిధులు తీసుకునే ప్రయత్నాలు చేస్తున్నామని ఆయన తెలిపారు.

## దుర్గమ్మ దర్శనానికి వెళ్తున్నారా.. ఏపీటీడీసీ స్పెషల్ టూర్ ప్యాకేజీ..

**విజయవాడ:** దసరా శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఇరుగు పొరుగు రాష్ట్రాల నుంచి కూడా దుర్గమ్మ భక్తులు.. అమ్మవారి దర్శనం కోసం తరలి వస్తున్నారు. దీంతో బెజవాడ ఇంద్రకీలాద్రి కిటకిటలాడుతోంది. ఈ నేపథ్యంలోనే విజయవాడ కు వచ్చే దుర్గమ్మ భక్తుల కోసం ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ప్రత్యేక టూర్ ప్యాకేజీ తీసుకువచ్చింది. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సెప్టెంబర్ 22 నుంచి సెప్టెంబర్ 28 వ తేదీ వరకూ.. అలాగే సెప్టెంబర్ 30 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు ప్రత్యేక టూర్ ప్యాకేజీని అందుబాటులోకి తెచ్చింది. ఈ తేదీలలో హైదరాబాద్ - విజయవాడ ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసింది. ఉదయం ఐదు గంటలకు మియాపూర్ నుంచి, ఉదయం ఐదు గంటల 20 నిమిషాల నుంచి కేపీహెచ్‌బీ నుంచి ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయి. కూకట్ పల్లి నుంచి ఉదయం ఐదు గంటల 30 నిమిషాలకు, అమీర్ పేట నుంచి ఉదయం 5 గంటల 50 నిమిషాలకు విజయవాడకు ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయి. అలాగే బేగంపేట్ నుంచి ఉదయం 5.55 గంటలకు.. దిల్‌సుఖ్‌నగర్ నుంచి ఉదయం 6.15 గంటలకు.. ఎల్బీనగర్ నుంచి ఉదయం 6 గంటల 25 నిమిషాలకు విజయవాడకు బస్సులు బయల్దేరతాయని ఏపీటీడీసీ తెలిపింది. దుర్గమ్మ దర్శనం పూర్తైన అనంతరం.. హైదరాబాద్‌లోని ఆయా ప్రాంతా లకు రాత్రి 11 గంటలకు చేరుకుంటాయని ఏపీటీడీసీ వెల్లడించింది. మరిన్ని వివరాల కోసం 77298 30011, 77298 20011 నంబర్లను సంప్రదించాలని సూచించింది.

**దుర్గగుడిలో భక్తుల రద్దీ**

మరోవైపు దుర్గ గుడిలో భక్తుల రద్దీ నెలకొంది. ప్రొటోకాల్ దర్శనాల తాకిడి ఎక్కువైంది. దీంతో సామాన్య భక్తులు మంగళవారం ఇబ్బందులు పడ్డారు. అలాగే వీఐపీల కోసం ప్రత్యేక వేళలను అధికారులు కేటాయించారు. అయినప్పటికీ వీటిని ఎవరూ పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. వీఐపీలు, ప్రోటోకాల్ ప్రముఖులు తమకు కేటాయించిన సమయంలో కాకుండా నచ్చినప్పుడు రావటంతో సాధారణ భక్తులు ఇబ్బందులు పడుతున్నా రని విమర్శలు వస్తున్నాయి. దీంతో వీఐపీలు వారికి కేటాయించిన సమయాల్లోనే దర్శనం కోసం రావాలని ఆలయ ఈవో శీనానాయక్ విజ్ఞప్తి చేశారు. ఉదయం 7 నుంచి 9గంటలవరకు, మధ్యాహ్నం 3నుంచి 5 గంటల వరకు ప్రొటోకాల్ దర్శనాలకు కేటాయిం చారు.




**దుర్గ గుడిలో వీఐపీ దర్శనాలు రద్దు**

మరోవైపు విజయవాడ దుర్గగుడిలో బుధవారం సాయంత్రం వీఐపీ బ్రేక్ దర్శనాలను రద్దు చేశారు. ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ బుధవారం విజయవాడకు రానున్నారు. సాయంత్రం దుర్గమ్మను దర్శించుకోనున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం సాయంత్రం వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేశారు. ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ బుధవారం సాయంత్రం మూడు గంటల నుంచి 5 గంటల మధ్య కనకదుర్గమ్మను దర్శించుకోనున్నారు. ఈ నేపథ్యంలోనే వీఐపీ బ్రేక్ దర్శనాలను నిలిపివేస్తున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం





# టికెట్ ధరల పెంపును సస్పెండ్ చేసిన హైకోర్ట్..

పవన్ కళ్యాణ్, సుజీత్ కాంబినేషన్‌లో రూపొందిన 'ఓజీ' చిత్రం సెప్టెంబర్ 25న విడుదల కానుంది. అయితే, విడుదలకు ముందే తెలంగాణ హైకోర్టు షాక్ ఇచ్చింది. టికెట్ ధరల పెంపును నిలిపివేస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వం ఇచ్చిన ప్రత్యేక జీవోను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ జరిపి కోర్టు ఈ నిర్ణయం తీసుకుంది.

హైదరాబాద్ పరిధిలోని పోలీస్ కమిషనర్, జిల్లాల పరిధిలో జాయింట్ కలెక్టర్ కు మాత్రమే మెమో జారీ చేసే అధికారం ఉంటుందని పిటిషన్ తరపు న్యాయవాది కోర్ట్ దృష్టికి తీసుకొచ్చారు. టికెట్లు అధిక రేట్లకు అమ్మకూడదనే నిబంధనలు ఉన్నాయని తెలిపారు. 'గేమ్ ఛేంజర్' రిలీజ్ సందర్భంగా హెూంశాఖ అండర్ టేకింగ్ కూడా ఇచ్చిందని వివరించారు. ఈ వాదనలను పరిగణనలో తీసుకున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ శ్రవణ్ కుమార్.. టికెట్ రేట్స్ పెంపునకు అనుమతిస్తూ జారీ చేసిన మెమోను సస్పెండ్ చేశారు. తదుపరి విచారణను అక్టోబర్ 9వ తేదీకి వాయిదా వేశారు.

'ఓజీ' సినిమా విడుదల నేపథ్యంలో స్పెషల్ షోలు, టికెట్ ధరలు కోరుతూ చిత్ర నిర్మాణ సంస్థ డీవీవీ ఎంటర్టైన్మెంట్స్ తెలంగాణ ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకుంది. దానికి అనుగుణంగా ప్రత్యేక అనుమతులిస్తూ రేవంత్ రెడ్డి సర్కార్ మెమో జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా సెప్టెంబరు 24న రాత్రి 9 గంటలకు ప్రీమియర్ షోలు ప్రదర్శించేందుకు అవకాశం ఇచ్చింది. దీనికి టికెట్ రేటు జీఎస్టీతో కలిపి రూ.800 అదనంగా పెంచుకోవచ్చని చెప్పింది. అలానే సెప్టెంబ ర్ 25 నుంచి అక్టోబరు 4 వరకూ.. పది రోజుల పాటు సింగిల్ స్క్రీన్స్‌లో రూ.100 (జీఎస్టీతో కలిపి), మల్టీప్లెక్స్‌ల్లో రూ.150 (జీఎస్టీ తో కలిపి) పెంచుకోడానికి పర్మిషన్ ఇచ్చింది. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తం గా అడ్వాన్స్ బుకింగ్స్ ఓపెన్ అయిపోయాయి. మరికొన్ని గంటల్లో భారీ ఎత్తున ప్రీమియర్లు పడనున్నాయి. ఇప్పుడేమో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన టికెట్ రేట్స్ హైక్‌ని సస్పెండ్ చేస్తూ తెలంగాణ హైకోర్ట్ ఉత్తర్వులు జారీ చేసింది.



# రెండు వారాల రెస్ట్ తీసుకోమంటే

జూనియర్ ఎన్టీఆర్ ఇటీవల యాడ్ షూటింగ్ సమయంలో గాయపడ్డారు. డాక్టర్లు ఆయనకు రెండు వారాల బెడ్ రెస్ట్ సూచించినప్పటికీ, నిర్మాతల ఖర్చు వృథా కాకూడదని రెండో రోజే షూటింగ్‌కి హాజరయ్యారు. హైదరాబాద్ అన్నపూర్ణ స్టూడియోలో ప్రత్యేకంగా సెట్ వేసిన విషయం తెలుసుకున్న ఎన్టీఆర్, నొప్పిని భరిస్తూ కూడా తన పాత్రను పూర్తిచేశారు. ఆ తరువాతే ఇంటికి వెళ్లి విశ్రాంతి తీసుకున్నారు. తన ఆరోగ్యాన్ని పక్కన పెట్టి నిర్మాతను కాపాడిన ఎన్టీఆర్ నిర్ణయం అందరినీ ఆకట్టుకుంది. అభిమానులు, సినీ వర్గాలు ఆయన డెడికేషన్‌పై ప్రశంసలు కురిపిస్తున్నారు ఆయన ఒక యాడ్ ఫిలిం షూటింగ్ సందర్భంగా కాలు జారి పడిపోయి గాయపడిన విషయం అందరికీ తెలిసిందే. ఆయనకు పెద్దగా గాయాలు కాకపోయినా డాక్టర్లు కనీసం రెండు వారాల పాటు బెడ్ రెస్ట్ అవసరం అని సూచించారు. ఈ వార్త వెలుగులోకి రావడంతో అభిమానులు, సినీ వర్గాలు ఎన్టీఆర్ ఆరోగ్యం గురించి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ యాడ్ ఫిలిం షూటింగ్ హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోలో ప్లాన్ చేశారు. దీని కోసం ప్రత్యేకంగా భారీ సెట్ కూడా నిర్మించారు. ఈ సెట్స్ కోసం నిర్మాతలు పెద్ద ఎత్తున ఖర్చు చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ఎన్టీఆర్ గాయం కారణంగా షూట్ ఆగిపోతే, ఆ సెట్‌ని మరికొన్ని రోజులు అలాగే ఉంచాల్సి వచ్చేది. దీంతో అదనపు ఆర్థిక భారమంతా నిర్మాతలపై పడేది. ఇది తెలుసుకున్న ఎన్టీఆర్, తన ఆరోగ్యాన్ని పక్కన పెట్టి వెంటనే రెండో రోజు సెట్‌కి వచ్చి షూటింగ్లో పాల్గొన్నారని సమాచారం.

అప్పటికే గాయపడి నొప్పితో ఉన్నప్పటికీ ఎన్టీఆర్ తన బాధను భరిస్తూ కెమెరా ముందుకొచ్చారు. షూటింగ్ మొత్తం కంప్లీట్ అయ్యాకే ఇంటికి వెళ్లి రెస్ట్ తీసుకున్నారని తెలిసింది. నిర్మాతల కోసం ఇంత త్యాగం చేయడం ఎన్టీఆర్ వ్యక్తిత్వం ఎంత గొప్పదో మరోసారి చూపించింది. సాధారణంగా షూటింగులో గాయపడితే చిన్ననటుడే కొద్దిరోజుల పాటు షూటింగ్‌కి డుమ్మా కొట్టేసే ఈ రోజుల్లో ఎన్టీఆర్ లాంటి స్టార్ హీరో తనవల్ల నిర్మాత బాధపడకూడదన్న ఆలోచనతో గాయాన్ని పట్టించుకోకుండా షూటింగ్ కొనసాగించడంపై ప్రశంసలు కురుస్తున్నాయి. ఇక ఈ విషయం బయటకు రావడంతో, అభిమానులు ఎన్టీఆర్ డెడికేషన్‌కి ఫిదా అవుతున్నారు. నెటిజన్లు కూడా సోషల్ మీడియాలో ఆయనను పొగడ్తలతో ముంచెత్తుతున్నారు. ఎన్టీఆర్ తీరు చూసి సినీ వర్గాలు కూడా ఆశ్చర్యపోతున్నాయి. ఇలాంటి ప్రొఫెషనలిజం ఉండడం వల్లే ఎన్టీఆర్ ఈ స్థాయికి ఎదిగారని సినీ విశ్లేషకులు అంటున్నారు. మొత్తానికి ఎన్టీఆర్ గాయం విషయం అభిమానులను కలచివేసినా, ఆయన చూపిన డెడికేషన్ మాత్రం అందరినీ మెప్పిస్తోంది. తనను నమ్మిన నిర్మాత డబ్బు వృథా కాకుండా కాపాడిన యంగ్ టైగర్ తీరును చూసి ఇది నిజమైన స్టార్‌కి మాత్రమే సాధ్యం అని అభిమానులు గర్వపడుతున్నారు. ఎన్టీఆర్ ప్రస్తుతం ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఓ చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇందులో ఎన్టీఆర్‌కి జోడీగా రుక్మిణి వసంత్ నటిస్తోంది. దీని తర్వాత ఆయన త్రివిక్రమ్ శ్రీనివాస్ డైరెక్షన్లో ఓ మైథలాజికల్ డ్రామాలో నటించనున్నారు.



# తప్పుడు వార్తలు రాయొద్దు

'కొత్త లోక' చిత్రంతో భారీ విజయాన్ని అందుకున్న నటి కల్యాణి ప్రియదర్శన్ సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అవుతున్నారు. అయితే తాజాగా ఒక వెబ్‌సైట్ ఆమె వ్యక్తిగత జీవితంపై తప్పుడు కథనం ప్రచురించింది. తల్లిదండ్రులు తనను, సోదరుడిని వియత్నాం అనాథాశ్రమంలో ఉంచారని చెప్పానని ఆ కథనంలో పేర్కొన్నారు. దీనిపై కల్యాణి స్పందిస్తూ, "నేను అలాంటి మాట ఎప్పుడూ అనలేదు. దయచేసి ఇలాంటి అసత్య ప్రచారాలు ఆపండి" అని విజ్ఞప్తి చేశారు. దర్శకుడు ప్రియదర్శన్ కూతురైన కల్యాణి 'హలో', 'చిత్రలహరి'తో టాలీవుడ్‌లో మెరిసారు. తాజాగా ఆమె నటించిన కొత్త లోక రూ.270 కోట్లకు పైగా వసూలు చేసి రికార్డులు క్రియేట్ చేసింది.

'లోక చాప్టర్ 1: చంద్ర'తో బ్లాక్‌బస్టర్ హిట్ అందుకోవడమే కాకుండా అందరితో సూపర్ ఉమెన్ అనిపించుకుంది మలయాళ బ్యూటీ కళ్యాణి ప్రియదర్శన్ . ఇప్పటివరకు రూ.270 కోట్లకు పైగా కలెక్షన్లు రాబట్టిన ఈ చిత్రం హయ్యస్ట్ కలెక్షన్లు సాధించిన మలయాళ చిత్రాల్లో ఒకటిగా నిలిచింది. ఈ చిత్రంలో కళ్యాణి అభినయం, ఆమె చేసిన ఫైట్స్‌కి ప్రేక్షకులు విజిల్స్ కొట్టారు. దుల్కర్ సల్మాన్ నిర్మాతగా వ్యవహరించిన ఈ చిత్రం స్టార్ హీరోల చిత్రాల రికార్డులన్నీ దాటేసి మలయాళ ఇండస్ట్రీలో సరికొత్త రికార్డు క్రియేట్ చేసింది. ఈ చిత్ర విజయంతో ఉప్పొంగిపోతోన్న కళ్యాణి వరుస ఇంటర్వ్యూలు ఇస్తూ తన కెరీర్, వ్యక్తిగత విషయాల్ని షేర్ చేసుకుంది. ఈ నేపథ్యంలోనే తన వ్యక్తిగత జీవితానికి సంబంధించి వైరల్ అవుతోన్న ఓ విషయంపై ఆమె స్పందించారు. తాజాగా ఆ ప్రచారంపై కళ్యాణి స్పందిస్తూ.. తానెప్పుడూ అలా చెప్పలేదని, ఇలాంటి అసత్య ప్రచారాల్ని ఆపాలని ఆమె కోరారు. తాను అనని మాటల్ని అలా రాయడం సరికాదని హితవు పలికింది.

'హలో' చిత్రంతో టాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చిన కళ్యాణి ప్రియదర్శన్ చిత్రలహరి, రణరంగం చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైంది. మలయాళ స్టార్ డైరెక్టర్ ప్రియదర్శన్, అలనాటి హీరోయిన్ లిస్సి(తెలుగులో దోషి నిర్దోషి, 20వ శతాబ్దం, మామాశ్రీ, ఆత్మ బంధం, చల్ మోహన్‌రంగ చిత్రాల్లో నటించింది) దంపతులకు జన్మించిన కళ్యాణి ప్రియదర్శన్ న్యూయార్క్‌లో ఆర్కిటెక్చర్ డిగ్రీ చేసింది. ఇండియా వచ్చాక నటనపై ఆసక్తితో తన డిగ్రీని పక్కనబెట్టి యాక్టింగ్‌లో శిక్షణ తీసుకుంది. అసిస్టెంట్ డైరెక్టర్‌గా తన జర్నీని మొదలుపెట్టి పలు చిత్రాల్లో నటించింది. కెరీర్లో ఇన్నాళ్లూ సరైన హిట్ లేని కళ్యాణి తాజాగా ' లోక చాప్టర్ 1 : చంద్ర'తో మలయాళ ఇండస్ట్రీనే షేక్ చేసేసింది. చంద్ర' పాత్రలో ఒదిగిపోయిన కళ్యాణి సాధారణ కమర్షియల్ పాత్రలకు భిన్నంగా ఫైట్స్ చేసి తనలోని మరో కోణాన్ని చూపించింది. ఈ దెబ్బతో ఆమెకు వరుస అవకాశాలు చుట్టుముడుతున్నాయి.

# కృత్ఞత లేని వ్యక్తిని సంతృప్తి పరచలేవ్...

టాలీవుడ్ నిర్మాత, నటుడు బండ్ల గణేష్ ఎప్పుడూ సోషల్ మీడియాలో చురుకుగా ఉంటారు. గతంలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ పై అభిమానాన్ని వ్యక్తపరిచుతూ, "నేను పవన్ భక్తుడిని" అంటూ పొగుడుతూ వచ్చారు. కానీ ఇటీవల ఆయన పవన్‌పై దృష్టి పెట్టడం తగ్గడం గమనార్హం. ఇలాంటి నేపథ్యంలో బండ్ల గణేష్ సంచలన ట్వీట్ చేశారు: "కొంతమంది నీ కోసం ఎంత చేస్తున్నావో చూడరు. నీవు చేయని వాటినే మాత్రమే చూస్తారు. కృత్ఞత లేని వ్యక్తిని ఎప్పటికీ సంతృప్తిపరచలేవు" అని పేర్కొన్నారు. నెటిజన్లు ఈ ట్వీట్ పవన్ కళ్యాణ్‌ను ఉద్దేశించి చేసినట్లు విశ్లేషిస్తున్నారు.

నటుడిగా, నిర్మాతగా టాలీవుడ్‌లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు బండ్ల గణేష్ . కొంతకాలంగా ఆయన సినిమాలకి దూరంగా ఉన్నా సినిమా ఇండస్ట్రీ మాత్రం ఆయన్ని దూరం చేసుకోలేదు. పలు సినిమాల ప్రీ రిలీజ్, సక్సెస్ మీట్లకు హాజరవుతూ ఆయన చేసే కామెంట్స్ తెగ వైరల్ అవుతుంటారు. బండ్ల గణేష్ ఈవెంట్‌కి వస్తున్నాడంటే కచ్చితంగా రచ్చ జరుగుతుందని ప్రేక్షకులు ఫిక్స్ అయిపోతారు. తనకు నచ్చిన వ్యక్తిపై ఎంతగా ప్రశంసలు కురిపిస్తాడో.. ఎవరైనా నచ్చకపోతే ట్వీట్ల ద్వారా సెటైర్లు వేస్తుంటారు. పవన్ కళ్యాణ్ కి భక్తుడినని చెప్పుకునే బండ్ల గణేష్ ఆయన్ని ఎవరైనా అంటే ఊరుకోడు. గతంలో ఈశ్వరా.. పరమేశ్వరా.. పవనేశ్వరా.. అంటూ ప్రీ రిలీజ్ ఈవెంట్లో ఆయన ఇచ్చిన స్పీచ్ తెగ వైరల్ అయింది. పవన్ కళ్యాణ్‌ని ప్రశంసలతో ఉక్కిరిబిక్కిరి చేసే బండ్ల గణేస్ ఈ మధ్యకాలంలో ఆయన ఊసు పెద్దగా ఎత్తడం లేదు. ఇటీవల పవన్ కళ్యాణ్ సినిమా ఈవెంట్లకి ఆయన్ని ఆహ్వానించకపోవడంతో అలిగినట్లు తెలుస్తోంది. ఈ



క్రమంలోనే తాజాగా బండ్ల గణేష్ చేసిన ట్వీట్ వైరల్ అవుతోంది.

'కొంతమంది నీ కోసం ఎంత చేస్తున్నావో చూడరు. నీవు చేయని వాటినే మాత్రమే చూస్తారు. కృత్ఞత లేని వ్యక్తిని ఎప్పటికీ సంతృప్తిపరచలేవు' అంటూ బుధవారం ఉదయం బండ్ల గణేష్ ట్వీట్ చేశాడు. ఈ ట్వీట్ పవన్ కళ్యాణ్ కళ్యాణ్‌ని ఉద్దేశించే చేసి ఉంటాడని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. తాజాగా హైదరాబాద్‌లో జరిగిన 'ఓజీ' ఈవెంట్‌కి ఆయన్ని ఆహ్వానించకపోవడంతో అలిగి ఇలా కామెంట్ చేసి ఉంటాడని అనుకుంటున్నారు. బండ్ల గణేష్ ట్వీట్‌కి నెటిజన్లు స్పందిస్తూ.. నీ గురించి నువ్వే చెప్పుకుంటున్నట్లు ఉంది, అన్నా ఓజీ ప్రీమియర్ ఎక్కడ చూస్తున్నారా, మాకు ఓజీ టిక్కెట్ ఇవ్వొచ్చుగా, నిన్ను 'ఓజీ' ఈవెంట్‌కి పిలవలేదని మండుతున్నట్లు ఉంది' అంటూ రకరకాల కామెంట్లు చేస్తున్నారు.

బండ్ల గణేష్ ఇటీవల యంగ్ హీరో మౌళి తనూస్ జపం చేస్తున్న సంగతి తెలిసిందే. మౌళి, శివానీ నాగారం జంటగా నటించిన 'లిటిల్ హార్ట్స్' మూవీ ఘన విజయం సాధించడంతో ' కొడితే నీలా కొట్టాలి రా బాబు దెబ్బ%ౌ%చంపేశావ్ ఇక దున్నే టాలీవుడ్ నీదే!' అంటూ బండ్ల గణేష్ ట్వీట్ చేశాడు. అంతేకాదు మొన్న ఈ చిత్ర సక్సెస్ మీట్‌కి హాజరైన ఆయన మాట్లాడుతూ.. ఇండస్ట్రీలో కొన్ని మాఫియా వ్యవస్థలు మనల్ని బ్రతకనివ్వవు. ఇక్కడ కొంతమందే బాగుంటారు. ఒకరు స్టార్ కమెడియన్ కొడుకుగా పుడతాడు, మెగాస్టార్ బావమరిదిగా ఉంటాడు, ఐకాన్ స్టార్ తండ్రిగా ఉంటాడు. అలాంటి వాళ్లకి లైఫ్ ఈజీగా ఉంటుంది. మిగతా వాళ్లు మాత్రం తమ కష్టంతోనే ముందుకు రావాలి. అదే నిజమైన ప్రయాణం' అని అన్నారు. ఇదే ఈవెంట్లో ఆడియన్స్ ఓజీ ఓజీ అని గోల చేయగా.. పవన్ కళ్యాణ్‌కి ఉండే కోట్లాది మంది భక్తుల్లోనే నేనూ ఒకడిని. అంతకుమించి నాకు వేరే క్వాలిఫికేషన్ లేదు. ఓజీ బ్లాక్‌బస్టర్ హిట్ అవుతుంది' అని కామెంట్స్ చేశారు.



# నాగ్ వందో సినిమాపై సర్వత్రా చర్చ

ఈ ఏడాది కుబేర, కూలీ సినిమాలతో సూపర్ హిట్స్ అందుకున్నాడు టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగార్జున. నాగ్ ఇటీ-వలే కూలీ సినిమాతో సిల్వర్ స్క్రీన్‌పై మెరిసిన విషయం తెలిసిందే. ఇక నాగార్జున కెరీర్‌లో ల్యాండ్ మార్క్ సినిమాగా నిలిచిపోయే 100వ ప్రాజెక్ట్‌పై కొత్త అప్‌డేట్ ఎప్పుడెప్పుడొస్తుందా..? అని మూవీ లవర్స్‌తోపాటు- అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. వారి కోసం నాగ్ వందో సినిమాకు సంబంధించిన క్రేజీ వార్త ఒకటి తెరపైకి వచ్చింది. ఈ చిత్రాన్ని తమిళ దర్శకుడు కార్తీక్ డైరెక్ట్ చేయబోతున్నాడట. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన చేయబోతున్నారని ఇన్‌సైడ్ టాక్. అంతేకాదు ఈ మూవీని నాగార్జున 2026 మే నెలలో సమ్మర్ కానుకగా అభిమానుల ముందుకు తీసుకురావాలని ఫిక్స్ అయినట్టు- సమాచారం. రాబోయే రోజుల్లో నాగ్ 100 సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలపై స్పష్టత రానుంది. యూనిక్ స్టోరీ -టె-ల్లింగ్, థ్రిల్లింగ్ కథనాలతో తనదైన మార్క్ చూపించే రా కార్తీక్ నాగార్జున కెరీర్ మైల్‌స్టోన్ సినిమాకు దర్శకత్వం వహించబోతున్నాడన్న వార్త ఇప్పుడు ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. ఇంతకీ రా కార్తీక్ నాగ్ కోసం ఎలాంటి కథను సిద్ధం చేశాడు. కూలీలో తొలిసారి నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో నటించిన నాగార్జున మరి రా కార్తీక్‌తో ఎలాంటి కథ చేయబోతున్నాడన్నది అందరిలో ఉత్కంఠ నెలకొంది.

# కలైమామణి పురస్కారం

తమిళనాడు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక కలైమామణి పురస్కారాలను బుధవారం ప్రకటించింది. సాయి పల్లవి, ఎస్‌జే సూర్యలతో పాటు- మరో 90 మందికి ప్రభుత్వం ఈ అవార్డులను ప్రకటించింది. కళారంగంలో ప్రతిభ కనబరుస్తోన్న వారికి ప్రతి ఏడాది ఈ పురస్కారాలను అందిస్తారు. 2021, 2022, 2023 సంవత్సరాలకు గాను ఏడాదికి 30 మందికి చొప్పున బుధవారం 90మంది కళాకారులకు ప్రభుత్వం కలై మామణి అవార్డులు ప్రకటించింది. 2021 సంవత్సరానికి గాను నటి సాయిపల్లవి, నటుడు, దర్శకుడు ఎస్. జె.సూర్య సహా ఐదుగురు అవార్డును సొంతం చేసుకున్నారు. 2023కు సంగీత దర్శకుడు అనిరుధ్‌తో పాటు- మరో ఆరుగురు కలైమామణి పురస్కారాన్ని అందుకోనున్నారు. జాతీయ పురస్కారాల విభాగంలో ప్రముఖ నేపథ్య గాయకుడు కె.జె.ఏసుదాస్‌కు ఎం.ఎస్.సుబ్బులక్ష్మి పురస్కారాన్ని ప్రకటించారు. అక్టోబరులో ఈ పురస్కారాల ప్రదానోత్సవం జరగనుంది.



# కొట్టుకుపోయిన తన్వి ది గ్రేట్

ఇటీవల విడుదలై యూత్‌లో మంచి క్రేజ్ సంపాదించుకున్న చిత్రం 'సైయారా' . చిన్న సినిమాగా వచ్చి భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. అయితే ఈ విజయం పై ప్రముఖ నటుడు, దర్శకుడు అనుపమ్ ఖేర్ కొంత అసమనంగా ఉన్నారు. కారణం తాను దర్శకత్వం వహించిన 'తన్వి ది గ్రేట్' కూడా అదే రోజు విడుదలైంది, కానీ 'సైయారా' హిట్ కావడంతో..తన సినిమా ఎవరు గుర్తించలేదు..దీంతో 'తన్వి ది గ్రేట్' కోసం నాలుగేళ్లు కష్టపడ్డాను. ఒక సంవత్సరం స్క్రిప్ట్ రాయడానికి, ఇంకో సంవత్సరం సంగీతానికి సమయం కేటాయించాను. కానీ 'సైయారా' తో పాటు- మా సినిమా విడుదల కావడం దురదృష్టం 'తన్వి ది గ్రేట్' డిజాస్టర్‌గా మిగిలిపోయింది. నా వెంట ఉన్న 200 మందికి పైగా టీమ్ సభ్యుల కష్టం వృధా అయిందని అనుపమ్ చెప్పారు. విడుదలకు ముందే ఆర్థిక సమస్యలు ఎదుర్కొన్నాం. భారీ బడ్జెట్ కావడంతో ఖర్చుల కోసం స్నేహితుల సహాయం తీసుకున్నా. ఈ చిత్రాన్ని కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్లో ప్రదర్శించాం, రాష్ట్రపతికి కూడా చూపించాం. అందరూ ప్రశంసించారు కానీ, ప్రేక్షకులు మాత్రం గుర్తించలేదు.. ఇండస్ట్రీలో పరిస్థితులు ఇలాగే ఉంటాయి. రెండు సినిమాలు ఒకేసారి విడుదలైతే, విజయం సాధించిన చిత్రం కోసం.. ఇంకో సినిమా 400 థియేటర్లలో రిలీజ్ అయిన కూడా పట్టించుకోరని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,